

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 16 అక్టోబర్ 2025 | 16 పేజీలు




## ఎసిఎబిక్యూ చైర్‌పర్సన్‌తో సమావేశమైన పెద్దపల్లి ఎంపీ

పెద్దపల్లి, ప్రభాతవార్త: ఐక్య రాజ్య సమితి అడ్వైజరీ కమిటీ అడ్మినిస్ట్రేటీవ్ అండ్ బడ్జెటరీ క్వషన్స్ (ఎసిఎబిక్యూ) చైర్ పర్సన్ జూలియానా గాస్పర్ రుయాస్, యూఎన్ అసిస్టెంట్ సెక్రటరీ జనరల్ ఫర్ ఫినాన్స్ అండ్ బడ్జెట్ కంట్రోల్ చంద్రమోళి రామనాథ్‌తో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సమావేశం అయ్యారు.

2లో



## ధాన్యం కొనుగోలులో రైతులను

# ఇబ్బంది పెట్టొద్దు

## కొనుగోలు కేంద్రాలు సిద్ధం చేయాలి

2లో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ధాన్యం కొనుగోలులో రైతులను ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దని పౌరసరఫరాల శాఖ, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి పౌరసర ఫరాల శాఖ, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, వ్యవసాయ శాఖ కమిషనర్ లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో ఖరీఫ్ వానాకాలం వరి ధాన్యం కొనుగోలుపై సమీక్ష సమీక్ష సమావేశం నిర్వహించారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలి... కొనుగోలు కేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించాలి... సెంటర్లలో గన్నీలు, తూకం, శుద్ధి యంత్రాలు అందుబాటులో ఉండాలి... పౌరసరఫరాల శాఖ, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

## ప్రతి ఒక్కరూ సిపిఆర్‌పై అవగాహన ఉండాలి



16లో

### గోల్డెన్ సెకండ్లు వృథా చెయ్యద్దు : కలెక్టర్ పమేలా

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: గుండెపోటు సమయంలో అవలంబించవలసిన సిపిఆర్ (కార్డియో పల్మనరీ రెసిసికేషన్) పద్ధతిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఈనెల 13 నుండి 17 వరకు సిపిఆర్ అవగాహన వారోత్సవాల సంద ర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సిబ్బందికి సిపిఆర్‌పై శిక్షణ నిర్వహిస్తున్నారు.



61మంది అనుచరులు..
రూ. 6 కోట్ల రివార్డు అందజేత..
భారత రాజ్యాంగాన్ని అందించిన ప్రభుత్వం..



## మహారాష్ట్ర సిఎం ముందు ఆయుదాలు అప్పగించి లొంగిపోయిన మావోయిస్టు

# అగ్రనేత మల్లోజుల..

2లో

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: మావోయిస్టు పార్టీలో తలెత్తిన వివాదాలతో తనదైన శైలిలో మావోయిస్టు పార్టీ అధిష్టానానికి దిక్కరించి, తన 61మంది అనుచరులతో బుధవారం మావోయిస్టు పార్టీ పొలీట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ భూపతి అలియాస్ సోనుదాదాతో పాటు 61మంది మావోయిస్టు నేతలు, సభ్యులు మహారాష్ట్ర సిఎం దేవేందర్ ఫడ్నవీస్ ఎదుట మల్లోజుల తన ఎకె47 తుపాకిని ఆయన చేతిలో పెట్టి లొంగిపోయారు. తనతో పాటు తన అనుచరులందరూ మావోయిస్టు పార్టీ డ్రెస్‌తోనే ఆయుదాలు అప్పగించి లొంగిపోగా, వారి అందరిచేతిలో భారత రాజ్యాంగ పుస్తకాలను మహారాష్ట్ర ప్రభుత్వం అందించింది. తుపాకి గొట్టం ద్వారా రాజ్యాధికారం సిద్ధించదని, రాజ్యాంగం లోని ప్రాథమిక హక్కులలో పౌరుని ఓటు హక్కుతోనే రాజ్యాంగానికి రక్షణ ఉంటుందని వేదికపై ముఖ్యమంత్రితో పాటు పోలీసు అధికారులు వెల్లడించారు. మావోయిస్టు నేత మల్లోజులపై ఉన్న 6కోట్ల రూపాయల రివార్డు ఆరు రాష్ట్రాలలో ఉండడం వల్ల ముఖ్యమంత్రి ఫడ్నవీస్ ఆ రివార్డును అప్పగించారు.

# ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బంది పెట్టొద్దు

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వానాకాలం (ఖరీఫ్) పంట వరి ధాన్యం కొనుగోలును పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ఈ సీజన్ లో (వానాకాలం) పంట తెలంగాణలో ఎక్కువ మొత్తంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందని తెలిపారు. రైతులకు ఇబ్బంది కలగకుండా కేంద్రాల నిర్వహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.అందుకు సంబంధించిన ఆయా శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని సూచించారు. ధాన్యం రవాణా విషయంలో లారీలు, డ్రైవర్లు,కూలీల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అందుకు తగిన ప్రణాళికలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే రైతుల వివరాలు సేకరించి 48 గంటల్లోగా ఆన్లైన్లో సమాచారం పొందుపరచాలని తెలిపారు. తద్వారా ప్రభుత్వం రైతులకు నగదు వెంటనే చెల్లించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆరుగాలం కష్టపడి రైతులు లక్షల ఎకరాల్లో పంటలు పండిస్తున్న నేపథ్యంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ

రైతులు అకాల వర్షాల పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. అధికారులు గన్నీల కొరత లేకుండా చూడాలని తెలిపారు.ధాన్యం రవాణాకు సంబంధించిన లారీలు, డ్రైవర్ల లోటు రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. క్రమ పద్ధతిలో వరి ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. అందుకే సంబంధించిన ఏర్పాట్లను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి. అకాల వర్షాలు పడినట్లయితే ధాన్యం తడవకుండా అవసం౯మైన మొత్తంలో ట్రార్ఫాలిన్ లు ముందస్తుగా అందుబాటులో కేంద్రాల్లో ఉంచుకోవాలి. పాడి క్లీనర్స్, టార్ఫలిన్, తూకం యంత్రాలు, కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. దొడ్డు,సన్న రకాల వడ్లను వేరువేరుగా కొనుగోలు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతిరోజు ఉన్నతాధికారులు కేంద్రాలను పర్యవేక్షణ చేయాలని కోరారు.

### జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ

వారంలో జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఖరీఫ్ వానకాలం పంట ధాన్యం సేకరణ కోసం జిల్లాలో 421 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు. జిల్లాలో దాదాపు 7.50 నుంచి 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు.సహకార సంఘాల ఆధ్వర్యంలో 283 ఐకెపి 137 మెప్మా ఆధ్వర్యంలో ఒక కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కేంద్రాల నిర్వహకులు రైతుల వివరాలు ముందుగానే తీసుకోవాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ధాన్యం సేకరణలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. అధికారులు మండలాల వారీగా సమావేశంలో ఏర్పాటు చేసి సంబంధిత నిర్వాహకులకు తగిన సూచనలు ఇవ్వాలని కోరారు. రైతుల వివరాలను పిఓఎంఎస్ లో పొందుపరిచే ప్రక్రియ పై అవగాహనా శిక్షణ ఇదివరకే ఇచ్చామని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని రైతులు ఏవైనా సమస్యలు ఉంటే అధికారులకు తెలపాలని సూచించారు.అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కనీస మద్దతు ధరల గోడ పత్రిక ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, ట్రైని అదనపు కలెక్టర్ కన్నం హరిణి,డిఆర్డివో రఘువరన్, డిసివో మనోజ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, ఆర్ టివో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర సిఎం ముందు ఆయుదాలు అప్పగించి లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత మల్లోజుల..

### 61మంది అనుచరులు.. ఆరుకోట్ల రూపాయల రివార్డు అందజేత..


### భారత రాజ్యాంగాన్ని అందించిన ప్రభుత్వం..


**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** మావోయిస్టు పార్టీలో తలెత్తిన వివాదాలతో తనదైన శైలిలో మావోయిస్టు పార్టీ అధిష్టానానికి దిక్కరించి, తన 61మంది అనుచరులతో బుధవారం మావోయిస్టు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ భూపతి అలియాస్ సోనుదాదాతో పాటు 61మంది మావోయిస్టు నేతలు, సభ్యులు మహారాష్ట్ర సిఎం దేవేందర్ ఫడ్నవీస్ ఎదుట మల్లోజుల తన ఎకె47 తుపాకిని ఆయన చేతిలో పెట్టి లొంగిపోయారు. తనతో పాటు తన అనుచరులందరూ మావోయిస్టు పార్టీ డ్రెస్‌తోనే ఆయుదాలు అప్పగించి లొంగిపోగా, వారి అందరిచేతిలో భారత రాజ్యాంగ పుస్తకాలను మహారాష్ట్ర ప్రభుత్వం అందించింది. తుపాకి గొట్టం ద్వారా రాజ్యాధికారం సిద్దించదని, రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పౌరుని ఓటు హక్కుతోనే రాజ్యాంగానికి రక్షణ ఉంటుందని వేదికపై ముఖ్యమంత్రితో పాటు పోలీసు అధికారులు వెల్లడించారు. మావోయిస్టు నేత మల్లోజులపై ఉన్న 6కోట్ల రూపాయల రివార్డు ఆరు రాష్ట్రాలలో ఉండడం వల్ల ముఖ్యమంత్రి ఫడ్నవీస్ ఆ రివార్డును అప్పగించారు. మంగళవారం మహారాష్ట్ర గడ్చిరోలిలో ఉదయం నుండి రాత్రి వరకు లొంగుపాటు పర్వాన్ని వెల్లడించడానికి అధికారులు వెనకముందు చేసారు. మరికొంత మంది మావోయిస్టు నేతలు, సభ్యులు వస్తారని వేచి చూసిన గడ్చిరోలి పోలీస్ యంత్రాంగం వారు వచ్చిన తర్వాత ముఖ్య నాయకుల ముందు లొంగుపాటు చూపించాలని అనుకున్నప్పటికి వీలు కాకపోవడంతో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి, పోలీస్ ఉన్నతాధికారుల ఎదుట లొంగుపాటు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. మల్లోజుల వేణుగోపాల్ రావుపై తెలంగాణ, మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాలలో ఆయన కార్యాకలాపాలు కొనసాగించడంతో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు నేతగా మల్లోజులపై పలు సంఘటనలు జరిగినప్పటికి ఆరు రాష్ట్రాల పరిధిలో వందకు పైగా కేసులు నమోదు అయినట్లు పోలీసులు వెల్లడించారు. మావోయిస్టు నేత మల్లోజుల వేణుగోపాల్‌ను మహారాష్ట్ర ప్రభుత్వం మీడియా ముందు ప్రవేశపెట్టిన అనంతరం మహారాష్ట్ర సిఎం ఫడ్నవీస్ మాట్లాడుతూ మల్లోజుల వేణుగోపాల్ రావు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడ మావోయిజానికి ఇక చోటు లేదని, నక్సల్స్ రహిత భారత్‌గా కొద్ది రోజుల్లోనే చూస్తామని సిఎం ఫడ్నవీస్ అన్నారు. మావోయిస్టు పార్టీ అగ్రనాయకత్వంలో గత కొన్ని సంవత్సరాలుగా వైఖరి సరిగాలేదని పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, ఆధిపత్యపోరు సక్రమైన దారి లేకపోవడంతో అనేక మంది నక్సల్స్ ప్రాణత్యాగాలు చేయవల్సి వచ్చిందని, దాని వల్ల పార్టీకి ఎలాంటి మేలు జరగలేదన్నారు. పార్టీలో దశాబ్దాలుగా జరుగుతున్న తప్పిదాలకు తానే కారణమంటూ పేర్కొంటూ ఆత్మసాక్షిగా అత్యున్నత నిర్ణయానికి వచ్చి కమిటీ పోలీట్ బ్యూరో నుండి వైదోలిగినట్లు మల్లోజుల వేదికపై వెల్లడించారు. ప్రస్తుత తరుణంలో తాజా ఉద్యమాన్ని పూర్తిగా వదిలిపెట్టి అజ్ఞాతం నుండి జనజీవన స్రవంతిలోకి వచ్చానని ఆయన పేర్కొన్నారు. మల్లోజుల వేణుగోపాల్‌రావు పాత కరీంనగర్ జిల్లా పెద్దపల్లి పట్టణానికి చెందిన మల్లోజుల వెంకటయ్య-మధురమ్మ దంపతులకు వేణుగోపాల్‌రావు మూడోవ సంతానం కాగా, రెండోవ సంతానం మావోయిస్టు పార్టీలో అగ్రనేతగా కొనసాగిన మల్లోజుల కొటేశ్వర్‌రావు అలియాస్ కిషన్‌జీ బెంగాల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు.

ఆయన స్పూర్తితోనే పార్టీలో అడుగుపెట్టానని మల్లోజుల వెల్లడించారు. 40ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో 1981లో అజ్ఞాతంలోకి వెళ్లి ఎటూర్‌నాగారం దళసభ్యుడిగా ఆయుదం చేతపట్టి పార్టీలో అంచలంచెలుగా 40ఏళ్లపాటు పనిచేసారు. 1993లో డికెఎస్ ఎస్‌జెడ్‌సి సభ్యునిగా 1995లో కేంద్ర కమిటీ సభ్యుడిగా, 2007లో పోలీట్ బ్యూరో సభ్యునిగా ఆయన పనిచేసారు. ఎన్నో ఎన్‌కౌంటర్‌లలో, దాడులలో వేణుగోపాల్ పాల్గొన్నట్లు పోలీసులు వెల్లడించారు. వేణుగోపాల్‌రావు సతీమణి తారక్క కొంతకాలం క్రితమే మహారాష్ట్ర సిఎం ముందు లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టులలో ఎస్‌జెడిసి నాయకులు, డివిజన్ నాయకులు సభ్యులపై ఉన్న రివార్డులను వేదికపై అందించారు.

### మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ.. లొంగుపాటు దిశగా ఆశన్న..

మావోయిస్టు పార్టీలో కొంతకాలంగా చోటు చేసుకున్న అంతర్గత ఆదిపత్యపోరులో ఒక్కొక్కరు ఒక్కొక్క అభిప్రాయాలతో దశాబ్దాల తరబడి ఉద్యమాలలో పనిచేసి, జనజీవన స్రవంతిలో కలుస్తున్న తరుణంలో వేణుగోపాల్ రావు దారిలోనే మరో మావోయిస్టు అగ్రనేత తక్కల్లపల్లి వాసుదేవారావు అలియాస్ ఆశన్న గత 40 సంవత్సరాలుగా మావోయిస్టు ఉద్యమంలో కీలకనేతగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఆయన కేంద్ర కమిటీ సభ్యునిగా విధులు నిర్వర్తిస్తున్న తరుణంలో విబేదాలతో బయటకొచ్చిన వేణుగోపాల్ రావు బాటలోనే ఆశన్న ఆయన అనుచరులు డికెఎస్‌ఎస్‌జెడ్‌సి సభ్యులు రాజమన్, రనిత, ఉత్తర బస్తర్ మాడ్ డివిజన్‌లకు చెందిన మరో 70మందికి పైగా మావోయిస్టులు లొంగిపోవడానికి గురువారం సాయంత్రం జగదల్‌పూర్ చేరుకున్నట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయ సమాచారం.



# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలి

*రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి*

*ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష*

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఏ రాష్ట్రం చేయని విధంగా రికార్డు స్థాయిలో వానాకాలం పంట కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం హైదరాబాద్ నుంచి వానాకాలం ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సీఎస్ కే.రామకృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, స్వతంత్ర భారత దేశ చరిత్రలో అత్యధికంగా వరి పంట సాగు విస్తీర్ణం ప్రస్తుతం మన తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని అన్నారు. రాబోయే వానాకాలం అత్యధికంగా పంట కొనుగోలు తెలంగాణ రాష్ట్రం చేయబోతుందని, దీనికి అవసరమైన ఏర్పాట్లు కలెక్టర్‌లు ప్రత్యేక శ్రద్ధతో చేపట్టాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించ వద్దని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన వస్తువులు కల్పించాలని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఒకే చోట కొనుగోలు చేస్తే రైతులకు స్పష్టంగా తెలిసేలా ప్రత్యేక కౌంటర్లు పెట్టాలని, సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేర్వేరుగా రవాణా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎసిఎబిక్యూ చైర్‌పర్సన్‌తో సమావేశమైన పెద్దపల్లి ఎంపీ

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఐక్య రాజ్య సమితి అడ్వైజరీ కమిటీ అడ్మినిస్ట్రేటీవ్ అండ్ బడ్జెటరీ క్వషన్స్ (ఎసిఎబిక్యూ) చైర్ పర్సన్ జూలియానా గాస్పర్ రుయాస్, యూఎన్ అసిస్టెంట్ సెక్రటరీ జనరల్ ఫర్ ఫినాన్స్ అండ్ బడ్జెట్ కంట్రోల్ చంద్రమోళి రామనాథ్‌తో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సమావేశం అయ్యారు. ఐక్య రాజ్య సమితి ఆర్థిక పరిస్థితి, ముఖ్యంగా శాంతి భద్రతా కార్యకలాపాల నిధులపై విస్తృత చర్చలు జరిపారు. భారత ప్రతినిధులు ప్రపంచ శాంతి పరిరక్షణలో భారతదేశం పోషిస్తున్న కీలక పాత్రను పునరుద్ఘాటిస్తూ, ఐక్యరాజ్యసమితి వ్యవస్థల్లో పారదర్శకత, బాధ్యత, సమర్థత వంటి అంశాలపై తమ సూచనలు అందించారు. ఈ సమావేశం ద్వారా అంతర్జాతీయ ఆర్థిక, పరిపాలనా వ్యవహారాల్లో భారతదేశ స్వరాన్ని మరింత బలంగా ప్రతిధ్వనింపజేసే దిశగా మరో ముఖ్యమైన అడుగు పడిరదని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు.

# సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి : కలెక్టర్ ఎం. హరిత

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించి మద్దతు ధర పొందాలని కలెక్టర్ ఎం. హరిత సూచించారు. పత్తి కొనుగోలు పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది జిల్లాలో 5 లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు. గత ఏడాది 2,46,000 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేశారని వెల్లడించారు. జిల్లాలో సీసీఐ ఆధ్వర్యంలో ఐదు జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తారని, వేములవాడ పరిధిలో రెండు, కోనరావుపేట మండలంలో ఒకటి, ఇల్లంతకుంట మండలంలో రెండు ఉన్నాయని తెలిపారు. పత్తి నాణ్యత ఆధారంగా క్వింటాలుకు రూ. 7689 నుంచి 8110 మద్దతు ధర ఉందని వెల్లడించారు. రైతులు తమ సమీపంలోని సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించి మద్దతు పొందాలని పిలుపు నిచ్చారు. కపాస్ కిసాన్ లో రైతులు స్లాట్ బుక్ చేసుకునే విధానంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని, మద్దతు ధర పొందేలా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం పత్తి మద్దతు ధర పోస్టర్లను కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, మార్కెటింగ్ అధికారి ప్రకాష్, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, సిసిఐ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

## అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బనావత్ వనజతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్‌డిపిఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పాడి పరిశ్రమపై దృష్టి సారించాలి

## -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ప్రభాతవార్త కోనరావుపేట:



రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమపై దృష్టి సారించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట మండలం పల్లిమక్తలోపశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు నివారణ టీకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇప్పటివరకు 200 యూనిట్ల గేదెలు పంపిణీ చేసినట్లు తెలిపారు. పశుసంపదను కాపాడితే రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని చెప్పారు. మధ్యమానేరు నిర్వాసితులకు పాడి పరిశ్రమ ద్వారా ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.మల్కపేట రిజర్వాయర్ ద్వారా కోనరావుపేట, ఎల్లారెడ్డిపేట మండలాలకు సాగునీరు అందించామని, వచ్చే ఏడాది మూడు టీఎంసీల నీటిని నిల్వ ఉంచేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పల్లిమక్తలో రూ.1.50 కోట్లు, రుద్రంగి సూరమ్మ చెరువుకు రూ.75 కోట్లు, మల్కపేట పనులకు రూ.12 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు.కలెక్టర్ ఎం. హరిత మాట్లాడుతూ, రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. పశువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయాలని, శుభ్రత పాటించాలన్నారు.ఈ.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య, తహసీల్దార్, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

# పీ.ఎం.శ్రీ బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే

## 120 మంది విద్యార్థులకు

## డెటాల్ సోప్స్ ,సోప్ బాక్స్ పంపిణీ

బీర్ పూర్ ప్రభాత వార్త:





జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని పీఎం శ్రీ బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి బెస్ట్ ప్రాక్టీస్ హెచ్ఎం, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఆధ్వర్యంలో "గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి సిరిపూ నాగభూషణం పాల్గొని చేతుల పరిశుభ్రత, ఆరోగ్యము గూర్చి విద్యార్థులకు అవగాహన చేశారు, అనంతరం ఎంఈఓ చేతుల మీద నుండి 120 మంది విద్యార్థులకు డెటాల్ సబ్బులు మరియు సబ్బు బాక్సు లు అందజేసినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ మాట్లాడుతూ విద్యార్థులకు చేతుల పరిశుభ్రత హ్యాండ్ వాషింగ్ స్టెప్స్ 10 దశలగూర్చి అవగాహన చేశారు ఆహారం తినే ముందు మరియు టాయిలెట్ వెళ్లి నా తర్వాత ఆటలు ఆడిన తర్వాత తప్పని సరిగా చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి అలాగే ఎక్కువగా నీరు త్రాగాలని మోటివేషన్ చేశారు, చేతులను శుభ్రంగా కడుక్కోకుంటే వివిధ రకాల వ్యాధులకు గురి కావలసి వస్తుందని తప్పనిసరిగా మంచి అలవాటును విద్యార్థులు అందరూ ప్రతిరోజు పాటించాలని అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సిరిపూ నాగభూషణం ,జెడ్పిహెచ్ఎస్ బీర్పూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చెరుకు శ్రీనివాస్ రెడ్డి , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, మంజుల ధరణి పిడి, గుమ్మడి సురేష్ సి ఆర్ పి, ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి, భోగ నాగరాణి, బి. స్వరూప, బి.లలిత బి మోనిక, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# లేఅవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలి

జగిత్యాల బ్యూరో- ప్రభాతవార్త:

ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ..పట్టణంలో ప్రజలు లే అవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలి...పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారం ఉండాలి..తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక నిధులు జగిత్యాలకు మంజూరు అయ్యాయి..టెండర్ పూర్తి అయిన పనులను త్వరిత గతిన పూర్తి చేయటానికి అధికారులు చర్యలు చేపట్టాలి..టెండర్ అయిన పనులు ఏమైనా సమస్య ఉంటే వేరే చోటుకు మార్చి అధికారులు పనులు పూర్తి చేయాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో ఉచిత కరెంట్ సన్న బియ్యం రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం నిధులు మంజూరు చేశారు.తడి పొడి చెత్త సేకరణ వేరు చేయడం ద్వారా పట్టణ పారిశుద్ధ్యం మెరుగు పరచడం మన అందరి బాధ్యత అన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించడం ఆనందదాయకం అన్నారు.కలాం స్ఫూర్తి తో ప్రతి విద్యార్థి కలలు కని వాటిని సాకారం చేసుకోవాలని అన్నారు

# నేరాలు-దారుణాలు

## కుటుంబ సభ్యులపై దాడి కేసులో నిందితుడికి 3 ఏళ్ల జైలు శిక్ష

ధర్మపురి, ప్రభాతవార్త:

సోదరులతో పాటు కన్నతల్లిపై దాడి చేసిన కేసులో నిందితుడైన ఎర్ర అక్షయ్ కుమార్ కు మూడు సంవత్సరాలు జైలు శిక్షతోపాటు రూ.1000 జరిమానా విధిస్తూ ధర్మపురి కోర్టు న్యాయమూర్తి ఏగి జానకి బుధవారం తీర్పునిచ్చారు. కేసుకు సంబంధించి స్థానిక ఎస్సై ఉదయ్ కుమార్ వివరిస్తూ, మండలంలోని దొంతపూర్ గ్రామానికి చెందిన అక్షయ్ కుమార్ కొన్నేళ్ల క్రితం డబ్బుల కోసం తరచుగా తమ సోదరులతో పాటు తల్లి కళావతిని వేధించేవాడు. భర్త మరణించడం, పెద్ద కుమారుడు వేధింపులు భరించలేక ఆమె తన తల్లి ఇంటికి వెళ్ళింది. కాగా అక్టోబర్ 4, 2020 న రాత్రి వేళలో అక్షయ్ కుమార్ తన స్నేహితులతో కలిసి తన తల్లి వద్దకు వెళ్లి, ఆమెతోపాటు అక్షయ్ కుమార్ సోదరులైన సంజయ్,ఉదయ్ కుమార్ లను దూషిస్తూ దాడి చేయడంతో కళావతి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. అప్పటి ఎస్సై కిరణ్ కుమార్ కేసు నమోదు చేయగా, విచారణ అనంతరం బుధవారం నిందితుడికి మూడేళ్ల జైలు శిక్షతోపాటు రూ. 1000 జరిమానా ఇస్తున్నట్లు న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

## పేకాటరాయళ్ల అరెస్ట్

కోరుట్ల, ప్రభాతవార్త :

పట్టణంలోని మాదాపూర్ కాలనీలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు సిసిఎస్, కోరుట్ల పోలీసులు పేకాట శిబిరంపై దాడి చేశారు. ఈ దాడిలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని రూ. 12 వేల 1 వంద నగదును స్వాధీన పరుచుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని లలితాపూర్ గ్రామంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో దేవంపల్లి గ్రామానికి చెందిన రేణికుంట బాబుకు తీవ్ర గాయాలైనట్లు బుధవారం స్థానికులు తెలిపారు. దేవంపల్లి గ్రామానికి చెందిన బాబు (కాంగ్రెస్ యువ నాయకుడు ) మానకొండూర్ లో పని ముగించుకొని తన ద్విచక్ర వాహనంపై తన స్వగ్రామానికి వెళ్తుండగా లలితాపూర్ స్టేజి వద్ద రోడ్డు క్రాస్ చేస్తుండగా రెండు బైకులు ఢీకొన్నగా బాబుకు తీవ్ర గాయాలయ్యాయి. మరో బైక్ గల వ్యక్తి గంగిపల్లి గ్రామానికి చెందిన వాడని తెలిపారు.

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా అవకాశానికి వినతి

ఓదెల, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్కే గార్డెన్లో బుధవారం ఎమ్మెల్యే చింత కుంట విజయ రామారావు ఆధ్వర్యంలో జరిగిన కాంగ్రెస్ సమీక్షా సమావేశంలో ఏఐసీసీ తమిళనాడు మాజీ ఎంపీ డా. జయకుమార్ పాల్గొన్నారు కాం గ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షుల పేర్ల పరిశీలనలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ వారిని కలిసి,తల్లి సోనియమ్మ ఇచ్చిన తెలంగాణ రుణం తీర్చుకునే ధ్యేయంతో ఉద్యమకారులమందరం కాంగ్రెస్ పార్టీలో చేర్పుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని మా కృషిని పరిగణలోకి తీసుకొని జిల్లా అధ్యక్షుని ఎంపిక విషయంలో తనకు అవకాశం కల్పించాలని కోరారు ఓదెల మండలానికి అవకాశం దక్కినట్లయితే, శక్తి వంచన లేకుండా మారుమూల గ్రామాలకు వెళ్లి పార్టీ పథకాలతో పాటు పేదల పక్షాన ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు తెలియజేస్తాను అని తెలిపారు ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు దుదిల్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మక్కాన్సింగ్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు, ఎంపీ గడ్డం వంశీకృష్ణల నమ్మకాన్ని నిలబెట్టు కుంటానని గుండేటి ఐలయ్య యాదవ్ చెప్పారు.

## జోగిన్ పల్లిలో పూల తోటను పరిశీలిస్తున్న ఉద్యాన విస్తిరణధికారి

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**

రైతులు వరి, పత్తి వంటి సంప్రదాయ పంటలతో పాటు పూలసాగుపై దృష్టి సారించాలని ఉద్యాన విస్తిరణ అధికారులు అన్వేష్ అన్నారు. బుధవారం మండలంలోని జోగిన్ పల్లి గ్రామంలో తోటలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పూలు సాగుతో తక్కువ కాలంలో ఎక్కువ ఆదాయం పొందవచ్చన్నారు. పండగ సీజన్ లో మొక్కలను నాటుకోవటానికి ప్రోత్సాహకంగా ఉద్యాన శాఖ ద్వారా సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు. గులాబీ, బంతి, చామంతి, మల్లె వంటి పూల సాగుకు ఎకరానికి రూ. 8వేల సబ్సిడీ, లిల్లీ, గ్లాడియోలస్ వంటి దుంప జాతి పూలసాగుకు ఎకరానికి రూ. 40వేల సబ్సిడీ అందుతుందన్నారు.



పూలసాగుపై ఆసక్తిగల రైతులు పట్టాదారు. పుస్తకం, ఆధార్ కార్డ్, బ్యాంక్ ఖాతా జిరాక్స్, ఒక ఫొటోతో సంబదిత హెచ్ఈవో, ఏఈవోకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కూరగాయలు సాగు చేసే రైతులు పందిరి కూరగాయల కోసం , మల్చింగ్ కవర్ కోసం, కూడా సబ్సిడీలు ఉన్నాయని ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణ్, రైతులు పాల్గొన్నారు.




## అభివృద్ధి పనులకై మంత్రులను కలిసిన జువ్వాడి నర్సింగరావు

**కోరుట్ల, ప్రభాతవార్త :**



హైదరాబాదులోని సచివాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ పలు సమస్యలను పరిష్కారించాలని కోరారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలసి నియోజకవర్గ అభివృద్ధి



పనులను నిధులు మంజూరు చేయాలని కోరగా, సానుకూలంగా స్పందించిన మంత్రి నిధుల మంజూరు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి పనులు నిమిత్తం బుధవారం సచివాలయంలో మంత్రులను కలిసి నిధులు మంజూరు చేయాలని కోరగా, సానుకూలంగా స్పందించిన మంత్రులు నిధుల మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మొక్కజొన్న కొనుగోలు విషయమై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా గురువారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రైతులు తమ పంటలను దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకొని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని కోరారు.

## బీసీ రిజర్వేషన్ పై హైకోర్టు స్టే పట్ల బంద్ కు సంపూర్ణ మద్దతు

**కోరుట్ల, ప్రభాతవార్త :**



42 శాతం బీసీ రిజర్వేషన్ పై హైకోర్టు స్టే ఇవ్వడం పట్ల ఈనెల 18న తలపెట్టిన బంద్ కు భారత యాదవ మహాసభ కార్యవర్గం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర బీసీ బంద్ కు అఖిల భారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా కార్యవర్గం తో పాటు అన్ని మండలాల్లోని యాదవ యూత్ సంఘాలు మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ పై హైకోర్టు ఇచ్చిన స్టేట్ నిరసనగా బీసీ జేఏసీ18 పిలుపునిచ్చిన రాష్ట్ర బీసీ బంద్ కు మేము కూడా సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని జిల్లా అధ్యక్షులు మల్లేష్ యాదవ్ తెలిపారు

## అంగన్వాడి పాఠశాలలో పోషణ మాసం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలంలోని యూసఫ్ నగర్ గ్రామంలో పోషణ మాసం వేడుకలను అంగన్వాడి కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ గర్భిణీలు, పిల్లలు తల్లులకు పోషక ఆహారం, జంక్ ఫుడ్స్ పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి విద్యార్థులు పరిశుభ్రత నియమాలు పాటించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధిక, అంగన్వాడీ టీచర్లు డి సుజాత, పద్మావతి, టి మంజుల, ఏఎన్ఎం రజిత, ఆశ వర్కర్లు, ఆయాలు, విద్యార్థులు, తల్లులు పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**మేడిపల్లి, ప్రభాతవార్త :**

మండలంలోని వల్లంపల్లి గ్రామంలోని అబ్దుల్ కలాం జ్ఞాన వేదిక గ్రంథాలయం వద్ద భారతరత్న, దివంగత రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు మన ఊరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడిపల్లి మండల ఎస్ఐ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కలాం ఆశయాలను విద్యార్థులు, యువతకు వివరించారు. భీమారం మండల అధ్యక్షులు నరేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు మాట్లాడుతూ భారతదేశాన్ని రక్షణ రంగంలో అగ్రగామిగా నిలపడంలోనూ మరియు దేశాన్ని అణ్వస్త్ర దేశంగా నిలబెట్టిన ఘనతగా అబ్దుల్ కలాం దేనని తెలిపారు. కలాం పేరున నిర్మించిన గ్రంథాలయంలో వారి జయంతి వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించడం పట్ల యువత, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రంథాలయంలో పుస్తకాల కొనుగోలు



కోసం దోసిలి ఫౌండేషన్ తరుపున సింగిరెడ్డి నరేష్ రెడ్డి రూ. 5వేలు, చేపూరి నాగరాజు రూ. 5వేలు యువ రియల్ ఎస్టేట్ తరుపున సాయిని గంగారెడ్డి రూ. 2వేలు విరాళంగా అందజేశారు ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు వెల్మ నవీన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సట్టా భూమేష్, వడ్డే రాంరెడ్డి, ధనిశెట్టి రాజన్న, గంగారెడ్డి, గ్రామ యూత్ సభ్యులు, పాఠశాలల హెచ్ ఎం లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గడి పాఠశాల విద్యార్థులకు ఉచిత దుస్తులు పంపిణీ

**కోరుట్ల, ప్రభాతవార్త :**

ప్రాథమిక పాఠశాల యస్ ఆర్ యస్ పి క్యాంప్ గడి కల్లూరు రోడ్ కోరుట్ల యందు విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ఉచిత పాఠశాల దుస్తులను ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు మాట్లాడుతూ ప్రతి దినం క్రమం తప్పకుండా విద్యార్థులు పాఠశాలకు హాజరు కావాలని, ప్రభుత్వం అందించిన ఉచిత పాఠశాల దుస్తులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేటప్పుడు ధరించి రావాలన్నారు. ఉపాధ్యాయులు బోధించే పాటలను శ్రద్ధగా విని, నేర్చుకోనీ భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్ణ చందర్, రాజా కుమార్, ధన లక్ష్మి, సుమలత, సరస్వతి, మాధవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన డిజిటల్ లిటరసి శిక్షణ కార్యక్రమం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల నందు కోరుట్ల, భీమారం, మేడిపల్లి,కథలాపూర్ మండలాల ఉన్నత పాఠశాల ఫిజిక్స్ ఉపాధ్యా యుల డిజిటల్ లిటరసి పై 3 రోజుల శిక్షణ కార్యక్రమం ముగిసింది. ప్రధానోపాధ్యాయులు వి.గంగాధర్ మాట్లాడుతూ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు తప్పనిసరి విద్యార్థులకు కోడింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై పట్టు సాధించే విధంగా ప్రణాళికలు తయారు చేసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కంప్యూటర్ లిటరసి పై అవగాహన కలిగి ఉండే విధంగా ఉపాధ్యాయులు శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేకమైన చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ నాగరాజు,సంతోష్ సి.ఆర్.పి లు పి.గంగాధర్,జ్యోతిలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**మేడిపల్లి, ప్రభాతవార్త :**

వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల కేంద్రానికి చెందిన వేములవాడ సౌందర్య రూ. 13 వేలు, కౌడ భూమయ్య రూ. 30వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకుఅందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మాజీ ఎంపీటీసీ దాసరి శంకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి లాజర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్, సీనియర్ నాయకులు మార్గం నరసారెడ్డి,సురేందర్ రెడ్డి, దామర సాల్మన్, బాలకృష్ణ, చందు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి సెమినార్‌లో పేపర్ ప్రెజెంటేషన్ చేసిన అట్ల శ్రీనివాస్ రెడ్డి

## -విద్యార్థుల కెరీర్ మార్గదర్శనానికి కౌన్సెలింగ్ అనివార్యం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని గోదావరి ఆడిటోరియంలో జరిగిన రాష్ట్ర స్థాయి సెమినార్ ఇంపాక్ట్ అఫ్ కౌన్సిలింగ్ ఆన్ ఆన్ అకాడమిక్ పెర్ఫార్మన్స్ అండ్ కెరియర్ చాయిస్ ఆఫ్ స్టూడెంట్స్ లో స్పెషల్ ఎడ్యుకేటర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని తన పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. కౌన్సిలింగ్ ఇంటర్వెన్షన్స్ ఫర్ క్రియేటింగ్ సైకలాజికల్లీ సేఫ్ అండ్ ఇంక్లూజివ్ క్లాస్ రూమ్ ఫర్ చిల్డ్రన్ విత్ స్పెషల్ నీడ్స్ అనే అంశంపై చేసిన అట్ల శ్రీనివాస్ రెడ్డి పేపర్ ప్రెజెంటేషన్ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల మానసిక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం మరియు కెరీర్ మార్గదర్శనంలో కౌన్సెలింగ్ పాత్రను లోతుగా విశ్లేషించారు. కౌన్సెలింగ్ ద్వారా ప్రత్యేక విద్యార్థుల భావోద్వేగ స్థితి మెరుగై, వారి విద్యా ప్రగతి మరియు జీవిత లక్ష్యాల సాధన సులభమవుతుందని ఆయన వివరించారు. సెమినార్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యావేత్తలు, అధ్యాపకులు మరియు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థుల మానసిక



ఆరోగ్యంపై విలువైన చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి డైరెక్టర్ గాజర్ల రమేష్ గారి చేతుల మీదుగా పరిశోధనా పత్రంలతో పబ్లిషింగ్ చేసిన పుస్తకం మరియు పబ్లికేషన్స్ సర్టిఫికేట్ ను అందించారు. ప్రొఫెసర్ డా. పి. స్వాతి, ప్రొఫెసర్ డా. రమాదేవి, డా. అట్ల శ్రీనివాస్ రెడ, ప్రెజెంటేషన్‌ను అభినందించారు.

# వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సమస్యల సాధనకై టిజిపెటా కృషి

## టిజిపెటా జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాజామల్లయ్య

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:





జగిత్యాల పట్టణం లోని వివేకానంద మినీ స్టేడియం లో టిజిపెటా జగిత్యాల జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక సమావేశం బుధవారం జరిగింది. ఎన్నికల అధికారులు గా సిరిసిల్ల టిజిపెటా గౌరవ అధ్యక్షులు దుప్పటి రవికుమార్, అధ్యక్షుడు తడుకల సురేష్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి శ్రీనివాస్ లు వ్యవహరించి ఎన్నికైన కార్యవర్గాన్ని రాష్ట్ర శాఖకు ప్రతిపాదనలు పంపారు. ఈ మేరకు రాష్ట్ర శాఖ అధ్యక్షుడు తునికి విజయసాగర్ టిజిపెటా జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు గా బూట్ల రాజామల్లయ్య, ఫిజికల్ డైరెక్టర్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కొడిమ్యాల, జిల్లా ప్రధాన కార్యదర్శి గా గుండెల రాజేశ్, ఫిజికల్ డైరెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంబారీపేట్, కోశాధికారి గా ఎం డి అప్సర్, ఫిజికల్ డైరెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దొంతాపూర్, ఉపాధ్యక్షులు గా కొలకాని పుష్పలత, ఫిజికల్ డైరెక్టర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మేడిపల్లి, పారిపెల్లి గంగాధర్, ఫిజికల్ డైరెక్టర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రాయికల్, సంయుక్త కార్యదర్శి గా పానుగంటి రాజ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్గటూర్, కార్యవర్గ సభ్యులుగా మాద రాజు, ఫిజికల్ డైరెక్టర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇబ్రహీంపట్నం, అనంతుల శ్రీకాంత్, పిఈటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటాపూర్ లను నియమిఉంచారు. ఈ సందర్భంగా టిజిపెటా జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు రాజామల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాజేశ్ లు మాట్లాడుతూ టిజిపెటా జగిత్యాల జిల్లా శాఖ నూతన కార్యవర్గం జగిత్యాల జిల్లా లోని వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సమస్యల సాధనకై కృషి చేస్తుందని అన్నారు. అంతేకాకుండా విద్యా, క్రీడా రంగంలో విద్యా శాఖ చేపట్టే ప్రతీ కార్యక్రమానికి సహకరిస్తుందని పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎన్.ఏం.ఎం.ఏస్ ట్రైనింగ్ బుక్స్ పంపిణీ

బీర్ పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని తుంగూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పిల్లలకు నేషనల్ నిమ్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష కోసం ప్రిపేర్ కావడానికి ప్రభుత్వం ద్వారా అందే స్కాలర్షిప్ అర్హత సాధించడానికి విద్యార్థిని విద్యార్థులు అత్యుత్తమ ట్రైనింగ్ పొందడానికి చదువుకోవడానికి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ ప్రోత్సహిస్తున్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్ కోసం ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రత్యేక శిక్షణ ఇస్తున్న విషయం తెలుసుకొని తెలుసుకున్న తుంగూరు గ్రామానికి చెందిన యువకుడు నుర వినోద్ ఎన్ ఎం ఎం ఎస్ స్కాలర్షిప్ క్లాసులకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు నైపుణ్యం కలిగేలా తోడ్పడేందుకు 19 మంది విద్యార్థులకు కోచింగ్ పుస్తకాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, మండల విద్యాధికారి నాగభూషణం చేతుల మీదగా పంపిణీ చేసారు. విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ప్రతి ఒక్కరూ స్కాలర్షిప్ కు అర్హత సాధించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అయినా నుర వినోద్ తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి పాఠశాల



ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించడం చాలా అభినందించదగిన విషయమని, పాఠశాల విషయంలో తుంగూరు గ్రామ యువకుల సహాయ సహకారాలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగభూషణం, గిరధవార్ రాహుల్ నారపాక రమేష్ గుడిసె జితేందర్ యాదవ్ ఆడెపు తిరుపతి, శీలం రమేష్, మామిడిపెల్లి రవిచంద్ర, లక్కాకుల వెంకటేష్ , జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికీ సీపీఆర్ మీద అవగాహన కలిగి ఉండాలి

## వారోత్సవాల్లో డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.శ్రీనివాస్

బుగ్గారం ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెలిగొండ గ్రామంలో సిపిఆర్ పై అవగాహన కల్పించారు ఇప్పుడు చిన్న వయసు వ్యక్తులకు కూడా గుండె పోటు వస్తుందని, ప్రతి ఒక్కరూ సీపీఆర్ పద్ధతి మీద అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.శ్రీనివాస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం వెల్గొండ గ్రామంలో సీపీఆర్ వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుండె నుంచి రక్త ప్రసరణ ఆగిపోయినా ఐదు నిమిషాల్లోనే శరీరంలోని అత్యంత కీలకమైన అవయవం మెదడు పని చేయడం మానేస్తుందని, ఇలా కాకూడదంటే గుండె పోటు వచ్చిన వెంటనే సీపీఆర్ చేస్తే బాధిత వ్యక్తి బతకడానికి అధిక అవకాశాలు ఉంటాయని ఆయన వెల్లడించారు. సీనియర్ పాత్రికేయులు, రెడ్ క్రాస్ ప్రతినిధి, జిల్లా ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. వెల్గొండలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన గ్రామ యువతను అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలను రెడ్ క్రాస్, రోటరీ ఆపీ సంస్థలు ఎప్పుడూ ముందుంటాయని వివరించారు. ఎంఓ డా.లవ కుమార్ సీపీఆర్ ఎలా చేయాలో ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. ఈ



కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సతీష్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఎంఓ డా.శివ కుమారి, ఎమ్ఎల్‌హెచ్‌పీ సౌమ్య, సీహెచ్ఓ శ్రీనివాస్, సూపర్‌వైజర్ సులోచన, ఎంపీహెచ్ఏ మహేంధర్, విద్యార్థులు, యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ప్రధానోపాధ్యాయుడు తిరుపతి గౌడ్

గోదావరిఖని, ప్రభాతవార్త:




విద్యా రంగంలో రెండు దశాబ్దాల నుంచి విశిష్ట సేవలు అందిస్తున్న విశ్వ భారతి విద్యా సంస్థల హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్‌కు లీడ్ ఇండియా ఆర్గనైజేషన్ డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించింది. రవీంద్రభారతిలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అతిథులు నాసా శాస్త్రవేత్త సతీష్ రెడ్డి చేతుల మీదుగా లీడ్ ఇండియా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందించారు. హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్‌కు ఈ అవార్డు రావడం పట్ల విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, సెయింట్ జోసెఫ్ హెడ్మాస్టర్ నోయల్ జోసెఫ్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

# ఖమ్మంపల్లి ప్రభుత్వ పాఠశాలలో భరతనాట్యం శిక్షణ

## -ప్రారంభించిన ప్రధానోపాధ్యాయుడు దాశరథి రాంబాబు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు భరతనాట్యం శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభమయ్యింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాశరథి రాంబాబు ఈ శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు భరత నాట్యం, కరాటే, యోగా, బాక్సింగ్ ఎన్నో రకాల్లో క్రీడల్లో నైపుణ్యం పొందేందుకు శిక్షణలు ఇస్తున్నామని తెలిపారు. భరత నాట్యం విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భరతనాట్యం శిక్షకులు విష్ణు, ఉపాధ్యాయులు సునీల్, శైలజ, రాజేశ్వర్, ప్రవీణ్, మల్లయ్య, వేణుగోపాల్, నరేష్ పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన అమృత

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:




హైదరాబాద్ లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో అక్టోబర్ 811 వరకు జరిగిన 12వ తెలంగాణ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ రోలర్ స్కేటింగ్ చాంపియన్షిప్ 2025 , పోటీలో పూర్వ కరీంనగర్ జిల్లా తరపున అండర్ 8 ఇయర్స్ కేటగిరీ లో 1సిల్వర్, 1బ్రోజన్ మెడల్ సాధించి, డిసెంబర్ లో జరగబోయే జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపిక అయిన ఎ. అమృత వర్షిణి. అలాగే అండర్ 6 ఇయర్స్ కేటగిరి లో 2 గోల్డ్ మెడల్స్ సాధించిన ఎ. అంబేద్కర్ దాస్లు రోలర్ స్కేటింగ్ పోటీలలో జాతీయ స్థాయి కి ఎంపిక అయిన అమృత తండ్రి రామారావు జగిత్యాల మిషన్ భగీరథ లో డీఈఈ గా విధులు నిర్వహిస్తున్నాడు. అమృత రాష్ట్రస్థాయి పోటీలు ఎంపీ కావడంతో ఆమె కుటుంబ సభ్యులు మరియు స్కూల్ యాజమాన్యం అభినందించారు.

# జపాన్ బ్లాక్ బెల్ట్ డిప్లొమా సాధించిన నవీన్‌ను ప్రశంసించిన హీరో సుమన్



**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:** జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్ ఆధ్వర్యంలో నాగబాబు స్టూడియో అజీజ్ నగర్ హైదరాబాద్ లో తేది.14 అక్టోబర్ 2025 మంగళవారం రోజున నిర్వహించిన అంతర్జాతీయ, జాతీయ బ్లాక్ బెల్ట్ ప్రశంసా పత్రాల ప్రధానోత్సవ కార్యక్రమంలో జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర ఛైర్మన్ లెజెండ్ దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత నటుడు సుమన్ చేతుల మీదుగా కరాటే మాస్టర్ నవీన్ కు శిక్షకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్, రాపోలు సుదర్శన్ మాస్టర్ సమక్షంలో అంతర్జాతీయ బ్లాక్ బెల్ట్ డిప్లొమా ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సినీ నటుడు సుమన్ మాట్లాడుతూ ఈ రోజుల్లో విద్యార్థులు శారీరిక మానసిక వ్యక్తిత్వ వికాసానికి విద్యార్థుల ఎదుగుదలకు ఇలాంటి కరాటే ఆత్మరక్షణ విద్యలు ఎంతగానో దోహదపడతాయని అందరూ ఈ విద్యను కటోరా సాధనతో నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ స్టేట్ జపాన్ కరాటే అసోసియేషన్ ఛైర్మన్ సినీ నటుడు సుమన్, జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్, జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్, కరాటే మాస్టర్లు ఆంజనేయులు, బాగ్యరాజ్, పవన్ కళ్యాణ్, నవీన్, విశ్వ తేజ, కరాటే విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోషణ మాసం కార్యక్రమము మల్లాపూర్ ప్రభాతవార్త మండలంలోని ముత్యంపేట గ్రామంలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ పాఠశాలలో పోషణ మాసం పై ప్రత్యేక సమావేశాన్ని గర్భిణీలు, బాలింతలతో బుధవారం రోజున నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లాపూర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ బాలింతలు, గర్భిణీలు తీసుకోవలసిన పోషకాలను వివరించారు. మనం తీసుకునే ఆహారంలో ఎలాంటి పోషక విలువలు ఉన్నాయో, పోషకాలపై ఎలాంటి ఆరోగ్య లాభాలు ఉంటాయో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు ఆమెటి శ్రీలత, దాసరి లక్ష్మి ్మ, సుద్దాల కృష్ణవేణితో పాటు గర్భిణీలు బాలింతలు పిల్లల అంగన్వాడి పాల్గొన్నారు.

# పశు సంరక్షనకు చర్యలు

## మండల పశువైద్య అధికారి మనీషా

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**



పశుసంరక్షణకు పశు సంవర్ధక శాఖ చర్యలు తీసుకుంటుందని,అందులో భాగంగా గాలి కుంటు వ్యాధి నివారణకు పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల పశువైద్య అధికారి కొమ్మెర మనీషా అన్నారు.మండలంలోని చౌలమద్ది గ్రామంలో పశువైద్య,పశుసంవర్ధక శాఖ అధ్వర్యంలో ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం మెటుపల్లి సహకార పరపతి సంఘం ఛైర్మన్ కొమిరెడ్డి తిరుపతిరెడ్డి బుధవారం ప్రారంభించారు.ఈసందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ మాట్లాడుతూ..ఆవులు,గేదెలు, 3నెలల పైబడిన దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని తెలిపారు.ఈవ్యాధి వైరస్ వల్ల వచ్చే అంటువ్యాధని,ఇది సోకిన పశువులకు గాలి ద్వారా వ్యాప్తి చెందుతుందని,ఈ టీకా వేయించడం వల్ల పాల ఉత్పత్తి తగ్గడం,గర్భ స్రావం వంటివి జరగవని,ఇట్లాంటి అపోహలు మాని కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్న ఈ ఉచిత గాలి కుంటు నివారణ కార్యక్రమంని పాడి రైతులు వినియోగించుకొని వ్యాధి నిర్మూలనకు తోడ్పాడలని మనీషా పటేల్ కోరారు.మూడు నెలల వయస్సు దాటిన దూడలకు, ఆవులు,గేదెలకు టీకాలు వేయించాలని సూచించారు. ఈకార్యక్రమంలో సహకర సంఘం డైరెక్టర్లు అల్లూరి రాజేశ్వరరెడ్డి,కొప్పెల రాములు ,మాజీ సర్పంచ్ లింగారెడ్డి,పశువైద్య సహాయక సిబ్బంది రమాదేవి, రమణయ్య,గంగాధర్, ఆఫీస్ సబర్డినేట్ దిలీప్,మోహన్ పాడిరైతులు భూమయ్య,గంగారాం,అంజయ్య, శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బంద్ కు సహకరించాలి

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**



బీసీలకు 42!! రిజర్వేషన్ లు వర్తింప చేయడానికి ప్రభుత్వం ప్రకటించిన జీవో నెంబర్ 9 తక్షణమే వర్తింప చేయాలని ఈనెల18న రాష్ట్ర బంద్ కు అందరూ సహకరించాలని నియోజకవర్గ బీసీ సంఘం నాయకులు పేర్కొన్నారు. పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..బీసీ సంఘాల కార్యాచరణ కమిటీ సూచించిన ప్రకారము తెలంగాణ రాష్ట్ర బంద్ కు రాజకీయ పార్టీలకు అతీతంగా ఆయా పార్టీలలో ఉన్న బీసీ నాయకులు అందరూ,అన్ని కుల సంఘాలు,వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ఈ బందులో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.ఈసమావేశంలో నియోజకవర్గ బీసీ జేఏసీ నాయకులు పుప్పాల లింబాద్రి,మాజీ ఎంపిపి తోగిటి అంజయ్య,నల్ల వెంకటేశ్వర్లు,బీసీ సంఘ జిల్లా బాధ్యులు బొమ్మెల శంకర్,చింతకుంట దేవేందర్,భోగ గంగాధర్,జంగిటి శ్రీధర్,రాంపల్లి బాలరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు

**.చిట్యాల, అక్టోబర్ 15 ప్రభాతవార్త;** మండలంలోని జూకల్ గ్రామంలో అక్రమంగా పేకాట ఆడుతున్నారనే సమాచారంతో ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పేకాట స్థావరాలపై గురువారం రాత్రి దాడులు చేసినట్లు చెప్పారు. దాడుల సందర్భంగా గ్రామానికి చెందిన కావాటి రాజు, సూర లక్ష్మణ్, తోట శ్రావణ్, సూర శ్రీకాంత్, తోట బిక్షపతి, శ్రీగిరి రవీందర్ లను పట్టుకొని అరెస్టు చేసినట్లు చెప్పారు. 52 పేక ముక్కల తో పాటు, రూ రెండువేల నలదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చెప్పారు. దాడుల్లో కానిస్టేబుల్స్ ఇస్లావత్ జానీ, నాగరాజు, సందీప్ ఉన్నారు.

# పోషణ లోపం లేని సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

**-మహదేవపూర్ ఐసిడిఎస్ సీడిపిఓ రాధిక రెడ్డి**

**-కస్తూరిబాలో ఘనంగా పోషణ మాసం వేడుకలు**



**మల్హర్‌రావు, అక్టోబర్ 15, ప్రభాతవార్త** పోషణ లోపం లేని సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని మహదేవపూర్ ఐసిడిఎస్ సీడిపిఓ ఆర్.రాధిక రెడ్డి అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలం లోని గాదెంపల్లిలో గల కస్తూరిభా గాంధీ గురుకుల బాలికల విద్యాలయంలో పోషణ మాసం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పోషక విలువలతో కూడిన వివిధ రకాల కూరగాయాలు, పండ్లు, పదార్థాలను ప్రదర్శించి అవగాహన కల్పించారు. సీడిపిఓ రాధిక రెడ్డి మాట్లాడుతూ.. పోషకాహార లోపం సమాజ అభివృద్ధికి అడ్డంకిగా మారకూడదన్నారు. ప్రతి అంగన్‌వాడీ టీచర్ తన పరిధిలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారం ప్రాముఖ్యతను వివరించాలని తెలిపారు. ఆకుకూరలు, పప్పులు, గుడ్లు, పాలు వంటి ఆహార పదార్థాల ద్వారా లభించే ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజ లవణాలు శరీర రక్షణకు అవసరమైనవన్నారు. వీటి గురించి ప్రతి ఇంటికి అవగాహన కల్పించి 'పోషణలోపం లేని సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని' పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీడిపిఓ రాధిక రెడ్డితో పాటు కస్తూరిభా ఎస్ఓ భవాణి, తాడిచర్ల, గంగారం సెక్టార్ సూప్ వైజర్ భాగ్యలక్ష్మీ, వీణ, ఎన్‌జీఓ సమ్మయ్య, పోషణ అభియాన్ స్వప్న, ఏఎన్ఎంలె, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్‌లు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



# సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలి

**మండల వైద్యాధికారి అంజిత్ రెడ్డి**



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** సీపీఆర్ పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల వైద్యాధికారి ఎలాల అంజిత్ రెడ్డి అన్నారు.సీపీఆర్ వారోత్స వాల్లో భాగంగా పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సీపీఆర్ పై బుధ5 అవగాహన సదస్సు నిర్వహించారు.ఈసందర్భంగా సిపిఆర్ పై మండల వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి,డాక్టర్ తాటిపర్తి శివాని లు మాట్లాడుతూ..ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మరణాలు గుండె జబ్బుల ద్వారానే అవుతున్నాయని,ప్రతి ఒక్కరూ సిపిఆర్ కార్డియో పల్మనరీ రీసెర్సి టేషన్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు.అలాగే అత్యవసర సమయంలో మన తోటి వారికి కార్డియా కరెస్టు నుండి సిపిఆర్ చేసి, అంబులెన్స్ ద్వారా దగ్గరలోని ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రాణాలు నిల బెట్టొచ్చని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, పోషకాహారం తీసుకుంటూ ఉప్పును తగ్గించాలని,జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని,జీవనశైలి మార్పుల ద్వారానే జీవన శైలి వ్యాధులను అరికట్ట వచ్చని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ మహేశ్వర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సెక్రటరీలు,హెల్త్ సూపర్వైజర్ అచ్యుతరావు, జగన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైమర్ స్కూల్ హెడ్మాస్టర్లకు పర్యవేక్షణ బాధ్యతలపై హర్షం.

**రాష్ట్ర కార్యదర్శి సాతాల నరసయ్య**



**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణ బాధ్యతలను ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్లకు అప్పగిస్తూ జీవో నెంబర్ 70 ను విడుదల చేయడం హర్షనీయమని ఉపాధ్యాయుల రాష్ట్ర కార్యదర్శి సాతాల నరసయ్య అన్నారు. గత కొంతకాలంగా ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ పోరాట ఫలితంగా బుధవారం ఈ జీవో విడుదల కావడం జరిగింది. పట్టణంలోని బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఈ జీవో వలన అనుభవజ్ఞులైన, అర్హత కలిగిన ప్రధానోపాధ్యాయులచే పర్యవేక్షణ చేయడం వలన పాఠశాలలో విద్యా నాణ్యత పెరుగుతుందని, ప్రాథమిక పాఠశాలలో బలోపేతం అవుతాయని, అలాగే పాఠశాలలోని సమస్యలు ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదించే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ విజయ భాస్కర్ వివిధ మండలాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# గాలికుంటువ్యాధి నివారణ టీకాలు వేసిన పశువైద్యాధికారి

**రఘునాథపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త :**

జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఆవులు, గేదెలు, బర్రెలకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలను బుధవారం మండలకేంద్రంలోని పశువైద్యకేంద్రంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ అసిఫా ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పశువులకు వ్యాధి నివారణ టీకాల కార్యక్ర మాన్ని పర్యవేక్షించడానికి డిస్టిక్ వెటర్నరీ అనిమల్ హస్బండ్రీ ఆఫీసర్ డాక్టర్ మురళీధర్ రావు, డిస్టిక్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ దేవేందర్ హాజరై పశువులకు టీకాలు వేసి, పశువుల హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించారు.

## పౌష్టిక ఆహారమే ఆరోగ్యానికి మూలాధారం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

పౌష్టిక ఆహారం తీసుకున్నప్పుడే ఆరోగ్యాంగా ఉంటామని సిడిపివో ఉమారాణి పేర్కొన్నారు. మండల కేంద్రములోని రాజ రాజేశ్వర కళ్యాణ మండపములో బుధవారం జరిగిన పోషణ మాసం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.కార్యక్రమములో భాగంగా ముందుగా గర్భిణీలకు శ్రీమంతం,పిల్లలకు అన్నప్రాసన,అక్షర అభ్యాస కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ సరైన పోషణతో ఆరోగ్య వంతమైన రాష్ట్రంగా తీర్చి దిద్దాలనే కృత నిశ్చ యముతో ప్రభుత్వం ఉందన్నారు. మంచి పోషక ఆహారం,పాలు,పండ్లు,ఆకుకూరలు,చిరు ధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.తల్లి పాల ప్రాముఖ్యత గూర్చి వివరించారు.ఆయా గ్రామాల అంగన్వాడీ ఉపాధ్యాయులు తయారు చేసిన



పోషక విలువలతో కూడిన తిను బండారాలు అందరిని నోరూరించాయి.ఈ కార్యక్రమంలో ఎంపిడివో, వైద్యాధికారి,సూపర్ వైజర్లు,అంగన్ వాడి ఉపాధ్యాయులు,గర్భిణీలు, తల్లులు,చిన్నారులు పాల్గొన్నారు.

## కార్యకర్తల అభిప్రాయం మేరకే అధ్యక్షుని ఎన్నిక

సిరిసిల్ల టౌన్, ప్రభాత వార్త :

కార్యకర్తల అభిప్రాయం మేరకే జిల్లా అధ్యక్షుని ఎన్నిక జరుగుతుందని ఎ ఐ సి సి అబ్జర్వర్ మన్నె శ్రీనివాస్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణంలో భాగంగా ఏఐసీసీ పిలుపు మేరకు సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ అబ్జర్వర్ మన్నె శ్రీనివాస్, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి కలిసి నూతన జిల్లా అధ్యక్ష నియామకం పై సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా మన్నె శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం కలుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష ఎన్నిక పారదర్శకంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు . ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,అగ్రనేత రాహులు గాంధీ, కేసీ వేణు గోపాల్ ఏఐసీసీ స్థాయిలో పర్యవేక్షణ ఉంటుందన్నారు. కార్యకర్తతో మాట్లాడి వారి అభిప్రాయం స్వీకరించడం జరుగుతుందినీ తెలిపారు. కార్యకర్తల అభిప్రాయం మేరకు జిల్లా అధ్యక్ష ఎన్నిక జరుగుతుందన్నారు . సంఘటన్ సృజన్ అభియాన్ ముఖ్య ఉద్దేశం కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ



ద్వారానే సమన్యాయం జరుగుతుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో విభేదాలకు తావు లేకుండా ప్రతి కార్యకర్త నాయకుని అందరి సలహాలు సూచనలు అభిప్రాయాలు తీసుకొని అధ్యక్ష ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. బ్లాక్ లెవెల్ సమావేశాలు ఏర్పాటు చేసి అభిప్రాయం సేకరించడం జరుగుతుందని పేర్కొన్నారు.రాహుల్ గాంధీ నేతృత్వంలోనే భారత్ జోడు యాత్ర విజయవంతం అయిందన్నారు. ప్రతి ఒక్కరూ తమ సహాయ సహకారాలు అందించాలిని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, వేలిచాలా రాజేందర్, సంగీతం శ్రీనివాస్, ఉమేష్ రావు, చంద్రకళ, చందన, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిఘంటువుల పంపిణి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన ఎల్ సి ఎఫ్ కోఆర్డినేటర్ మానువాడ శంకర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం నిఘంటువులు,పెన్నులు అందించారు.మండలములోని కందికట్కూర్ హరిజన కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్చేతుల మీదుగా అందించారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉచితంగా నిఘంటువులను అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.అనంతరం భారత రత్న ఎ పి జె అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి,ఉపాధ్యాయులు రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం అధ్యక్షునిగా రాజిరెడ్డి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలములోని ఓబులా పురం రెడ్డి సంఘ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా పందుగు రాజిరెడ్డి,ఉపాధ్యక్షులుగా ఎడ్ల శ్రీనివాసరెడ్డి వికృతి రాజిరెడ్డి,ప్రధాన కార్యదర్శిగా పాశం శ్రీనాథరెడ్డి,సంయుక్త కార్యదర్శిగా ఎడ్ల సుధాకర్ రెడ్డి,కోశాధికారిగా ఎడ్ల రుషేందర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులుగా,పాశం నారాయణరెడ్డి,గుజ్జుల జలపతిరెడ్డి,పల్లె సత్యనారాయణ రెడ్డి,ఎడ్ల సుగుణాకర్ రెడ్డి,గోపు రాంచంద్రా రెడ్డి,గౌరవాధ్యక్షులుగా పందుగు మోహన్ రెడ్డిలను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.

## కందికట్కూరులో పశువులకు టీకాలు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములోని కందికట్కూర్ గ్రామంలో బుధవారం పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు వేసినట్లు పశు వైద్యాధికారులు పూర్ణ చంద్రిక, ఇందిర తెలిపారు.261 ఆవులకు మరియు 81 గేదెలకు టీకాలు వేశామన్నారు.వ్యవసాయముతోపాటు పాడి పశు పోషణకు రైతులు మొగ్గు చూపాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో వి ఏ లచ్చయ్య,గోపాల మిత్రులు రాజయ్య,రంజాన్, జంగిటి రమేష్,ఏసు రెడ్డి,వంశీ, రైతులు పాల్గొన్నారు.

# పట్టుదల,ప్రతిభతో విజయం సాధించాలి

కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:



బాలికలు సానుభూతితో కాకుండా పట్టుదలతో చదివి ప్రతిభ, నైపుణ్యంతో విజయం సాధించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ కష్టపడి చదివితేనే విజయం సాధించగలరని అన్నారు. బాలికలు వివిధ రంగాల్లో నైపుణ్యం సాధించి ధైర్యంగా ముందడుగు వేయాలని తెలిపారు. అమ్మాయిలు అనే సానుభూతి పొందరాదని, మగవారితో సమానంగా వివిధ పోటీల్లో నెగ్గాలని సూచించారు. ఏది సాధించాలన్నా విద్యతో ముడిపడి ఉందని, అందువల్ల కష్టపడి ఇష్టంతో చదవాలని అన్నారు. బాలికల అందం వారి నైపుణ్యం, తెలివితేటలు, ధైర్య సాహసాల్లో ఉంటుందని తెలిపారు. అందువల్లే వినూత్నంగా బాలిక దినోత్సవం సందర్భంగా "మిస్ కరీంనగర్" పోటీలు నిర్వహించామని, ఈ పోటీలకు నైపుణ్యం, తెలివితేటలు ప్రామాణికంగా తీసుకున్నామని అన్నారు. సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో జిల్లా యంత్రాంగం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తోందని అన్నారు. విద్యా రంగానికి పెద్దపీట వేస్తూ కలెక్టర్ పమేలా సత్పతి నిరంతరం పర్యవేక్షి ంచడం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఏర్పాటు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ కృషి, పట్టుదలతో ఏదైనా సాధ్యమేనని అన్నారు. చదువుతో బాలికలు తమ జీవితాన్ని నచ్చిన విధంగా మార్చుకోవచ్చని తెలిపారు. వి ద్య



దా ్వ రా
వ ం వి ా ళ ల ం
విభిన్న రంగాల్లో రాణిస్తూ ఆర్థిక సాధికారత సాధించవచ్చని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్, కేజీబీవీ, మోడల్ స్కూల్, గురుకుల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెందిన బాలికలకు "మిస్ కరీంనగర్" పోటీలు నిర్వహించారు. పాల్గొన్న వారిలో రన్నర్, విన్నర్ ను ఎంపిక చేసి కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు పంపిణీ చేశారు. పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్లు, మెమెంటోలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ ధనలక్ష్మి ్మ, డిసిపిఓ పర్వీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బిజెపిని గ్రామీణ స్థాయిలో ప్రజలు తిప్పికొట్టాలి

రామన్నపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త

బీసీ రిజర్వేషన్లను అమలు కాకుండా కుట్ర చేస్తున్న బిజెపి అవకాశవాద వైఖరిని గ్రామీణ స్థాయిలో ప్రజలు తిప్పి కొట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో బుధవారం జరిగిన మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి రాష్ట్ర గవర్నర్, రాష్ట్రపతికి పంపి నెలలు గడుస్తున్నా వాటిని ఆమోదించకుండా ఉద్దేశ పూర్వకంగా ఆలస్యం చేస్తూ ఎన్నికలను గందరగోళపరుస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు ఆమోదం తెలిపినా గవర్నర్ ఎందుకు సంతకం పెట్టలేదో రాష్ట్ర ప్రజలకు జవాబు చెప్పాలని, గవర్నర్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి ఏజెంట్లుగా పనిచేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య్, భావంలపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, గొరిగె సోములు, గాదె నరేందర్, తొలుపునూరి శ్రీనివాస్, వేముల సైదులు, ఎండి రషీద్, మేడి గణేష్,డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు శానకొండ రాము, మెట్టు శ్రవణ్ కుమార్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, శాఖ కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, శానగొండ వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి జితేందర్, కునూరు మల్లేశం,గుండాల ప్రసాద్, బొడిగె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగా ఎంపికైన డిఎస్పిలను అభినందించిన జిల్లా ఎస్పీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కు చెందిన అభ్యర్థులు ఇటీవల వెలువడిన గ్రూప్ 1 ఫలితాల్లో డిఎస్పి హోదాకు ఎంపికైన విష్ణువర్ధన్ రెడ్డి, ప్రతిభ లు ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ వారిని శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ సేవ ఒక మహత్తరమైన బాధ్యత అని ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడమే నిజమైన విజయమని పేర్కొన్నారు. విధి నిర్వాహణలో నిష్పక్షపాతంగా ఉంటూ క్రమశిక్షణ తో , సేవాభావం తో ప్రజల కు సేవ చేస్తూ పోలీస్ శాఖ కు మంచి పేరు తీసుకొని రావాలని సూచించారు. విధుల్లో అత్యుత్తమంగా రాణించి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి



రఘు చందర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్ , వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త డిసిసి ఎన్నికకు స్వేచ్ఛగా పోటీ చేయవచ్చు

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

**-తమిళనాడు మాజీ ఎంపీ డాక్టర్ జయ కుమార్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రజాస్వామ్య బద్దంగా డిసిసి ఎన్నిక జరుగుతుందని, ప్రతి కార్యకర్త డిసిసి ఎన్నికకు స్వేచ్ఛగా పోటీ చేయవచ్చని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, తమిళనాడు మాజీ ఎంపీ డాక్టర్ జయ కుమార్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్కే గార్డెన్స్ లో వారు మాట్లాడారు. అయితే అభిప్రాయ సేకరణ అనంతరం అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని, డిసిసి అధ్యక్షుని ఎంపిక దరఖాస్తు కోసం ఈ నెల 22 వరకు చేసుకోవచ్చని చెప్పారు. ఎఐసిసి నిర్ణయం హర్షించదగ్గదని, రాబోయే భవిష్యత్తు కాలంలో సమర్ధవంతమైన నాయకుని ఎన్నుకోగలుగుతామని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను కిందిస్థాయి నుంచి వివరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి, పిసిసి కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ నాయకత్వంతో అమలవుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గంలతో పాటు ధర్మపురి నియోజకవర్గం ధర్మారం



గ్రామంలో కూడా అభిప్రాయ సేకరణ చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ నేషనల్ కో ఆర్డినేటర్ కేతూరి వెంకటేష్, టిపిసిసి జనరల్ సెక్రటరీ రాజేష్, ప్రోటోకాల్ సెక్రటరీ బసిత్, పార్టీ జనరల్ సెక్రటరీ కాశీపాక రాజేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాన్నాయక దామోదర్ రావు, ఆరే సంతోష్, మార్కెట్ కమిటీ చైర్మన్లు మినుపాల ప్రకాష్ రావు, ఈర్ల స్వరూప, గండు సంజీవ్, మండల పార్టీ అధ్యక్షులు కాడర్ల శ్రీనివాస్, చిలుక సతీష్, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సామ రాజేశ్వర్ రెడ్డి, బొజ్జ శ్రీనివాస్, సదయ్య, పట్టణ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్, వేగోలపు అబ్బయ్య గౌడ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి అవినాష్, అసెంబ్లీ అధ్యక్షులు ముత్యాల నరేష్ తదితరులున్నారు.

# పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు తప్పక వేయించాలి

**-ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



పశువులలో ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ మెగా పశు వైద్య శిబిరాన్నీ బుధవారం రోజున అంతర్గాం గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి 6 నెలలకు ఒకసారి జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమం కింద ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయబడుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు జిల్లా పశు వైద్య పశు సంవర్ధక శాఖ అధికారి బి. ప్రకాష్ మాట్లాడుతూ 4 నెలల వయస్సు దాటిన పశువులకు టీకా వేయించాలని దీని కోసం జగిత్యాల జిల్లా లో 69 టీంలు ఏర్పాటు చేయడం జరిగిందని మన జిల్లాలో ఉన్న 32,534 గోజాతి పశువుల కు, 85,200 గేదె జాతి పశువులకు అక్టోబర్ 15 నుండి నవంబర్ 14 వరకు అన్ని గ్రామాల్లో టీకాలు వేయబడతాయని తెలిపారు అనంతరం డా.నరేష్ బోనగిరి, సహాయ సంచాలకులు,పశు వైద్య పశు సంవర్ధక శాఖ జగిత్యాల మాట్లాడుతూ గాలి కుంటు వ్యాధి ఒక అంటూ వ్యాధి అని,పికోర్నా వీరిడి అనే వైరస్ వలన వస్తుందని ఈ వ్యాధికి గురి అయిన పశువులలో మరణాల శాతం తక్కువ ఉన్నప్పటికీ,ఉత్పాదక పునరుత్పాదక శక్తి తగ్గి పాడి రైతులకు అపార ఆర్థిక నష్టం కలుగుతుందన్నారు గాలి కుంటు వ్యాధి సోకిన పశువులలో 104106 ఎఫ్ జ్వరం వొస్తుందని వ్యాధి సోకిన పశువుల నోటిలో గిట్టలలో పుండ్లు ఏర్పడుతాయని వ్యాధి తీవ్రత ఎక్కువైనప్పుడు మేత మేయక చనిపోతాయని కాబట్టి 4 నెలలు దాటిన పశువులన్నిటికీ టీకాలు వేయించాలని పశు వైద్యశాస్త్ర చికిత్సకులు డా. గడ్డం నరేష్ రెడ్డి తెలిపారుఈ కార్యక్రమంలో పది వైద్య అధికారులు డాక్టర్ కిరణ్ రెడ్డి, బద్దం రాజేందర్ రెడ్డి, వేణు గోపాల్ ఎల్ఎస్ఏ లు అలిగేటి రవీందర్ మిర్యాల నాగేందర్ రెడ్డి,వాసం శివ కుమార్,కార్యాలయం సహాయకులు షేక్ అహ్మద్, అనిల్,పోచయ్య,గొపాల మిత్రులు లింగ మూర్తి, కిషన్,నర్సయ్య, ఎంపివిఏ లు మనోజ్,మనీ కంట రైతులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని అంగనవాడీ కేంద్రంలో మల్యాల ప్రాజెక్టు ఆధ్వర్యంలో బుధవారం రోజున పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సూపర్వైజర్ ఉమా తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ సరైన పోషకాహారాలు గల ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని వ్యాధుల నుండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలకు సంబంధించిన తల్లులు పోషకాహారాలతో కూడిన వంటలను చేసుకుని వచ్చారు. అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి ్మ, కాంతమ్మ, హసీనా, మమత, స్వప్న, లావణ్య, కవిత, అర్చన, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త



## ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ తాటిపల్లి గ్రామానికి చెందిన బెరిగేడి నర్సయ్య నరాల సంబంధిత వ్యాధితో భాదపడుతుండగా నర్సయ్య ఆరోగ్య పరిస్థితిని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే నిమ్స్ లో శస్త్ర చికిత్స నిమిత్తం 2 లక్షల 50వేల రూపాయల ఎల్ఓసి ని కు బుధవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు 2 లక్షల 50 వేల ఎల్ ఓ సి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే కి నర్సయ్య కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్,గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లోకమాత పోచమ్మ తల్లి దేవాలయంలో ఎల్. రమణ దంపతుల ప్రత్యేక పూజలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణం లోని శ్రీ లోకమాత పోచమ్మ తల్లి దేవాలయాన్ని బుధవారం శాసన మండలి సభ్యులు ఎల్. రమణ దంపతులతో పాటు కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు ఎల్. రమణ దంపతులను శేష వస్త్రాలతో సన్మానించారు.పూజా కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు మరియు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 17 వాలీబాల్ పోటీలు బోయిన్పల్లి మండలంలోని కొదురుపాక గ్రామంలో ఈనెల 12వ తేదీ ఆదివారం రోజున నిర్వహించగా ఇట్టి పోటీలలో జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని నమిలకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బాలుర విభాగంలో రంజిత్, బాలికల విభాగంలో జెస్సి తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు మండల విద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. ఈ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీలలో జగిత్యాల జిల్లా విద్యార్థులు ఎస్ జి ఎఫ్ అండర్ 17 బాలుర విభాగంలో మొదటి బహుమతి సాధించగా బాలికల విభాగంలో జగిత్యాల జిల్లా విద్యార్థినిలు రెండవ స్థాయి బహుమతి సాధించినట్లు తెలిపారు. ఇట్టి పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన రంజిత్, జెస్సి విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పిడి శివకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు అభినందించారు.



# సీఎం సహాయ నిధి..

## పేదల పెన్నిధి ఎమ్మెల్యే కవ్వంపల్లి..

మానకొండూర్, ప్రభాతవార్త:

సీఎం సహాయనిది పేదలకు పెన్నిదని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం మానకొండూరు మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా మండలంలోని 112 మంది లబ్ధిదారులకు రూ. 26,86,



500 రూపాయలు మంజూరుకగా చెక్కులను ఎమ్మెల్యే కవ్వంపల్లి పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని, పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నార న్నారు. ఈ కార్యక్ర మంలో మండల తాహసిల్దార్ విజయ్ కుమార్, ఏఎంసీ చైర్మన్ ఓదెలు, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, చలిగంటి సంపత్, రామిడి తిరుపతి, బండి మల్లేశం, రామిడి శ్రీనివాస్ రెడ్డి, కొండ్ర సురేష్, కనకం అశోక్, కనకం కుమార్, ఆకుల నర్సింగారావు, గుడాల మహేందర్ గౌడ్, బుర్ర శ్రీధర్ గౌడ్, ఎండి ఇర్ఫాన్, పిట్టల వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాకు విశేష స్పందన

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని యూత్ 4 జాబ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించినట్లు తెలంగాణ అసిస్టెంట్ మేనేజర్ మహమ్మద్ షాహిద్, తెలిపారు. బుధవారం తిమ్మాపూర్ యూత్ 4 జాబ్స్ ఫౌండేషన్ శిక్షణ



కేంద్రంలో జరుగుతున్న ఇంట ర్వ్యూల తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ 4 జాబ్స్ ఫౌండేషన్ నిర్వహించిన ఈ మేళాలో మెరీనా పెయింట్స్ కంపెనీలో 117 మంది దివ్యాంగులు పాల్గొనగా, అందులో 50 మంది ఎంపిక కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇందులో ఎంపికైన వారికి శిక్షణ అందించి ఉపాధి కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. నిరుద్యోగ దివ్యాంగుల యువతీ, యువకులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంపై మెరీనా పెయింట్స్ కంపెనీ ప్రతినిధులతో పాటు యూత్ 4 ఫౌండేషన్ మండలాల ఇన్చార్జ్ మోరే కృష్ణ, దోడ్డే రాజు, రెగ్యులర్ ట్రైనర్స్, రహీం, కోఆర్డినేటర్స్, దివ్యాంగులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ ను తనిఖీ చేపట్టిన ఫుడ్ ఇన్స్పెక్టర్

## వాటర్ క్యాన్లో తోక పురుగులు..

మానకొండూరు, ప్రభాతవార్త:

మండలం చేంజర్ల గ్రామంలో శివ మినరల్ వాటర్ ప్లాంట్లో తోక పురుగులు కలకలం రేపిన విషయం పై మీడియాలో వైరల్ అయినా కథనంపై ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పందించి బుధవారం చెంజర్ల గ్రామంలో తనిఖీ చేపట్టారు. చెంజర్ల గ్రామంలోని శివ మినరల్ వాటర్ ప్లాంట్ పై అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించి స్టోరేజ్ చేసినా వాటర్ నిలువలను శాంపిల్ గా సేకరించి పరీక్షల నిమిత్తం పంపించామని రిపోర్ట్ ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారి అంకిత్ రెడ్డి వెల్లడించారు.

# దళారులకు ధాన్యం విక్రయించొద్దు..

## ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త:

రైతులు ఆరు గాలం పాటు కష్టపడి పండించిన పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దని, దళారుల బారినపడి మోసపోకుండా ఉండేందుకు ప్రభుత్వపరంగా ఏర్పాటు చేస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం మానకొండూర్ మండలం దేవంపల్లి, కెల్లేడు,రంగపేట,పచ్చునూర్, లక్ష్మీ పూర్



గ్రామాల్లో ఐకేపీ,సింగిల్ విండోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్య కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరను పొందాలని కోరారు. రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతోనే మద్దతు ధరను పెంచిందన్నారు. రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఈ సి ఓ రామానుజ చార్యులు, డీఎస్ఓ నర్సింగరావు, మండల తాహసిల్దార్ విజయ్ కుమార్, సివిల్ సప్లై డి ఏం రజినీకాంత్ రావు, ఈ టి ఎస్ శ్రీనివాస్, మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు , వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, డైరెక్టర్లు సహదేవ్, రామిడి శ్రీనివాస్ రెడ్డి, సాయిరి దేవయ్య, దాసరి శ్రీనివాస్, టేకుమల్ల అంజయ్య, చలిగంటి ఓదెలు, రావుల రవి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, వాల అంజుత్ రావు, బండి మల్లేశం, రామిడి తిరిపతి, నాగిశెట్టి రాజయ్య, తోట శ్రీనివాస్, బోళ్ల మురళీధర్, కనకం కుమార్, కనకం అశోక్, కోండ్ర సురేశ్,మడుపు ప్రేమ్ కుమార్, తాళ్లపల్లి నరేష్, దుడ్డెల కుమార్, గుడాల మహేందర్, బుర్ర శ్రీధర్ గౌడ్, తాళ్లపల్లి కుమార్, ఎడ్ల శ్రీధర్, సీఈవో మిట్టపల్లి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# అనాధగా మారిన మండల పరిషత్ కార్యాలయం

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండల పరిషత్ కార్యాలయంలో గత వారం రోజులుగా జరుగుతున్న పరిస్థితులు చూస్తే అధికారులు లేక అనాధగా మారినట్లు అనిపిస్తున్న దృశ్యం చూస్తే అయ్యో పాపం అనిపిస్తుంది. వివిధ పనులకు సంబంధించిన సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చే ప్రజలు ఖంగు తింటున్నారు. గత నాలుగు రోజుల నుండి ఎంపీడీఓ, ఎంపీవో లేకపోవడం ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తుంది. సస్పెండ్ కాబడిన ఎంపీడీఓ స్థానం లో కొత్త ఎంపీడీఓ రాకపోవడం, ఎంపీవో సీటు కూడా ఖాళీగా దర్శనం ఇవ్వడం, హెల్త్ సిక్ లీవ్ లో సూపరింటెంట్ ఉండటం వలన మండల పరిషత్ కాస్త అధికారులు లేక కుర్చీలు ఖాళీగా దర్శనం ఇస్తున్నాయి. ఇప్పటికే మండల పరిషత్ లో అధికారులు లేకుండా నాలుగు రోజులు గడిచింది. మరెన్ని రోజులు అధికారులు రావటానికి సమయం పడుతుందో అని మండల ప్రజలు నిరీక్షి స్తున్నారు.



# కరీంనగర్ వార్త

# రహదారులపై ధాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు

## కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి

శంకరపట్నం, ప్రభాతవార్త:

రహదారులపై దాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు తప్పవని కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. రోడ్లపై ధాన్యం ఆరబెట్టడంతో విలువైన ప్రాణాలకు కారణం రైతులే అవుతారని పేర్కొన్నారు. ఇకపై ధాన్యం రోడ్లపై కనిపిస్తే ధాన్యాన్ని నేరుగా పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తామన్నారు. ధాన్యం ఆరబోసిన వ్యక్తులపై కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.



ధాన్యం ఆరబో యడం వల్ల వాహనాలు పల్టీ కొట్టడంతో బైకర్లు, ఇతర వాహనదారులు మృతి చెందడం జరుగుతుందని అన్నారు. రైతులు అందుకోసం ధాన్యం ఆం ˊబోయడం ఇకనైనా మానుకోవాలన్నారు. రహదారులు ప్రజా వినియోగాల కొరకు చెందినవి వాటిపై వస్తువులు, ధాన్యం ఆరబెట్టడం వల్ల ప్రమాదాలు జరిగితే చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని వెల్లడించారు. ప్రజల ప్రాణ భద్రత మన అందరి బాధ్యత అని ప్రమాదాలు జరగకుండా సహకరించాలని కోరారు.

# అక్టోబర్ 20 నుండి పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

## కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ..

కరీంనగర్ క్రైమ్ ప్రభాతవార్త:

విధి నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను, త్యాగాలను స్మరించుకుంటూ ఈ నెల 20 నుండి 31 వరకు ఖిపోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలుఖి ఘనంగా నిర్వహించనున్నట్లు సిపి గౌష్ ఆలం తెలిపారు.గతంలో పనిచేసిన కొంతమంది పోలీస్ అధికారులు, సిబ్బంది తమ అమూల్యమైన ప్రాణాలను విధి నిర్వహణలో భాగంగా త్యాగం చేయడం జరిగిందని, వారి త్యాగం వలనే నేడు శాంతియుత వాతవరణం నెలకొని ప్రజలు కూడా శాంతియుతంగా జీవిస్తున్నారని కమీషనర్ పేర్కొన్నారు.వారి త్యాగాలను గుర్తు చేసుకోవడంలో భాగంగా, ఈ పన్నెండు రోజుల పాటు కరీంనగర్ కమీషనరేటులోని పోలీసు హెడ్ క్వార్టర్స్ తో పాటు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలో పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రజలందరూ ఈ సంస్మరణ వారోత్సవాలలో పాల్గొని, శాంతిభద్రతల పరిరక్షణ కోసం తమ జీవితాలను అంకితం చేసిన అమరవీరులకు నివాళులర్పించాలని సిపి కోరారు.పోలీసు సంస్మరణ వారోత్సవం సందర్భంగా అక్టోబర్ 20 న బహిరంగ ప్రదేశాల్లో అమరవీరుల పోస్టర్ల ప్రదర్శన. 21 న అమరవీరుల దినోత్సవ కవాతు, వారి కుటుంబాలను సత్కరించడం, బహుమతుల ప్రదానం. 22 న పోలీసు ప్రధాన కార్యాలయంలో రెండు విభాగాలలో తిళీగిళితి సమావేశంలో ఆఫ్‌లైన్‌లో పోలీసు అధికారులకు వ్యాస రచన పోటీ, విద్యార్థులు ప్రజలకు వ్యాస రచన పోటీ, షార్ట్ ఫిల్మ్‌లు మరియు ఫోటోగ్రఫీ పోటీ కోసం ఆన్‌లైన్ లింక్‌ను ప్రారంభించడం జరుగుతుందన్నారు. 23 న విద్యార్థుల కోసం ఓపెన్ హౌస్ 24 న మాదకద్రవ్యాల వ్యతిరేక ర్యాలీ 25 న ప్రజలను కలుపుకుని పోలీసులు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తారు.26 న పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో



కలిసి పోలీసు అమరవీరుల విగ్రహాలకు నివాళులు అర్పించడం, 27 న హుజురాబాద్ డివిజన్ లో విద్యార్థుల కోసం ఓపెన్ హౌస్, 28 న వ్యాస రచన పోటీ, షార్ట్ ఫిల్మ్‌లు , ఫోటోగ్రఫీ పోటీల కోసం ఆన్‌లైన్ లింక్ ద్వారా వ్యాస రచన ముగిస్తామని అన్నారు. 29 న రక్తదాన శిబిరం ,30 న బహుమతి ప్రదానం, 31 న పోలీసు అమరవీరుల జ్ఞాపకార్థం కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# మాదకద్రవ్య దుర్వినియోగం వల్ల జీవితాలు నాశనం చేసుకుంటున్నారు..

## యువతకు అవగాహన కల్పించాలి..

## మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

నేటి సమాజంలో యువత మాదక ద్రవ్యాల సేవిస్తూ, వారి జీవితాలను నాశనం చేయడమే కాకుండా వారి కుటుంబ సభ్యులను ఒంటరిగా మార్చుతున్నారని, ప్రజలకు మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించే బాధ్యత మనందరిపై ఉందని మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ అన్నారు. బుధవారం మెప్మా ఆధ్వర్యంలో నషముక్త్ భారత, ఖుషల్ భారత్ కార్యక్రమంలో భాగంగా రంగోలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ హజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలను వినియోగం వల్ల చాలా మంది జీవితాలు నాశనమయ్యాయని, ఈ చెడు ప్రభావాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన ఎంతైన ఉందన్నారు. మాదక ద్రవ్యాల వ్యాపారాన్ని అంతం చేయడానికి మనమందరం బాధ్యతగా తీసుకుని అవగాహన కల్పించి, జమ్మికుంట పట్టణాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చాలని ఆయన పిలుపునిచ్చారు. మాదకద్రవ్య వ్యసనం, బానిస వ్యక్తి కుటుంబం సమాజంలోని పెద్ద వర్గంపై వినాశకరమైన ప్రభావాన్ని చూపుతుందన్నారు. ఇది చాలా తీవ్రమైన అంశంగా, ఆందోళన కలిగించే విషయంగా మారిందన్నారు. మాదకద్రవ్య రహిత సమాజాన్ని సాధించడానికి మనం ప్రతిజ్ఞ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన రంగోలిని వీక్షించి, మద్యపానం ఆరోగ్యానికి హానికరం అంటూ ముగ్గుల రూపంలో రాయడమే కాకుండా, సిగరేట్ తాగడం వల్ల కలిగే నష్టాలను ముగ్గుల రూపంలో రాయడం పలువురిని ఎంతోగానో ఆకట్టుకుంది. ఈ రంగోలిలో పోటీలలో మంచి ప్రతిభ కనబర్చిన ఔత్సాహికులను గుర్తించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెప్మా ఇంచార్జి టిఎంసి మల్లీశ్వరి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శీరిష, మెప్మా సిఎల్ఆర్పిలు, ఆర్పిలు, ఓబిలు పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విద్యాసంస్థల్లో సిపిఆర్‌పై వైద్యుల శిక్షణ కార్యక్రమం..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధేశాల మేరకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో బుధవారం సిపిఆర్‌పై కార్డియో ఫల్మనరీ రేషసిటేషన్ సిపిఆర్ అవగాహన కార్యక్రమాన్ని చెల్పూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల, కాకతీయ కళాశాలలో నిపుణులైన వైద్యులచే విద్యార్థినీ, విద్యార్థులకు శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని హుజురాబాద్ డిప్యూటి డిఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ చందు ఆధ్వర్యంలో జిల్లా శిక్షకులు డాక్టర్ వరుణ, డాక్టర్ తులసీదాస్, డాక్టర్ మధుకర్, ఆరోగ్యబోధకులు పంజాల ప్రతాప్‌లు విద్యార్థులకు హార్ట్ ఎటక్ (గుండెనొప్పి) దాని లక్షణాలు వచ్చిన సమయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు సునిశితంగా వివరించారు. డాక్టర్ చందు మాట్లాడుతూ సిపిఆర్ ప్రక్రియ ఎమర్జెన్సీ సమయంలో ప్రాణాలను కాపాడుతుందని, ఇదోక అద్భుత ప్రక్రియ అని విద్యార్థులకు తెలిపారు. కార్బియాకరస్ట్ జరిగిన వెనువెంటనే తోటివారు పడిపోయి అన్‌కాన్షియాస్ అయిన వ్యక్తి సిపిఆర్ ప్రక్రియతో తిరిగి బ్రతికించ వచ్చని డాక్టర్ చందు విద్యార్థులకు వివరించారు. ఈ మధ్య కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా అన్ని వయస్సుల వారికి సడన్‌గా గుండెనొప్పి రావడం వల్ల చాలా మంది మృత్యువాత పడుతున్నారని, ఎప్పుడైన ఎక్కడైన చాతినొప్పితో స్పృహతప్పి పడిపోయిన వ్యక్తి కార్డియాకారెస్ట్ వల్ల గుర్తించి, నిపుణులు చూపించిన విధంగా చాతిపై మర్ధన చేసే విధానం నోటిలో ఊపిరి ఊదే విధానాలను విద్యార్థులకు చూపి ంచారు. ప్రతి ఒక్కరు బిపి, మధుమేహం (షుగర్) భారిన పడకుండా ఆహార నియమాలలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ చందు సూచి ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపా ధ్యాయులు, కళాశాల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# విధుల్లో నిరక్ష్యం వహించిన..... పంచాయతీ కార్యదర్శి కి షోకాజ్ నోటీస్

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

చిగురుమామిడి మండలం సీతారాంపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి విధులను నిర్వర్తించడం లో తీవ్ర నిరక్ష్యం చూపించారని, విఫలమాయ్యారని స్పష్టం చేస్తూ జిల్లా పంచాయతీ అధికారి షాకాజ్ సోమవారం రోజున జారీ చేసినట్లు తెలిసింది. సోమవారం రోజున గ్రామాన్ని సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి పలు లోపాలను గుర్తించగా గత సంవత్సరం రికార్డులు, క్యాష్ బుక్ సమర్పించడం లో విఫలమైనట్లు, గత సంవత్సరం చలాన్ లను సమర్పించడం లో కూడా విఫలం చెందారని, నాలుగు నెలల నుండి ఆడిట్ పూర్తి అయిన తర్వాత రికార్డులను సేకరించడం లో విఫలం అవడం, గ్రామ పంచాయతీ అంతర్గత రోడ్ల పక్కన శిథిలాలు, పొదలను తొలగించక పోవడం వంటి అంశాలను పరిగణం లోకి తీసుకొని 2018లోని సెక్షన్(43)ప్రకారం తనకు కేటాయించిన విధులను నిర్వర్తించడం లో కార్యదర్శి తీవ్ర నిరక్ష్యం చూపించారని కారణం తో షాకాజ్ నోటీస్ జారీ చేసి కార్యదర్శి పై ఎందుకు చర్య తీసుకోకూడదో ఏడు రోజులోపు వివరణ సమర్పించాలని చిగురుమామిడి మండలం సీతారాంపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ని కోరుతున్నట్లు లేకుంటే వారు ఎటువంటి వివరణ ఇవ్వలేమని భావించబడుతుందని తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం2018 ప్రకారం క్రమశిక్షణ చర్యలు జిల్లా పంచాయతీ అధికారి తీసుకుంటారని షాకాజ్ నోటీస్ లో తెలిపినట్లు సమాచారం.

# ప్రభుత్వ పాఠశాలలో సిపిఆర్ పై అవగాహన..

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని వెల్ది గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సి పి ఆర్ పై వైద్య సిబ్బంది పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ.. సిపిఆర్ పై ప్రతి ఒక్క విద్యార్థికి అవగాహన కలిగి ఉండాలన్నారు. గుండెపోటు వచ్చిన వ్యక్తికి తక్షణమే సిపిఆర్ చేయడం వల్ల ప్రాణాలు కాపాడు కోవచ్చు అన్నారు. ఎవరైనా వ్యక్తి అపస్మార్క స్థితిలో పడిపోయినప్పుడు ఒక ప్రశాంతమైన ప్రదేశంలో ఆ వ్యక్తిని పడుకోబెట్టి భుజాలపై తడుతూ వారిని మేల్కొల్పే ప్రయత్నం చేయాలని, అయినప్పటికీ ప్రతిస్పందించకపోతే మెడ దగ్గర ఉండే నరాల్లో హృదయ స్పందనను గమనించాలి, ఆ వ్యక్తి చాతి మధ్యభాగంలో రెండు చేతుల్ని మడిచి ప్రెస్ చేయాలని అలాగే నోటి ద్వారా శ్వాసను అందించే ప్రయత్నం చేస్తే ప్రాణాలను కాపాడుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గడ్డం వెంకటరమణ, వైద్య సిబ్బంది సుమతి, స్వప్న, భాగ్య, ఉపాధ్యాయులు శంకరయ్య, వనజ, శంకరమ్మ, మజహర్, వీణ, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రఘురాం శర్మ విద్యార్థులు పాల్గొన్నారు..



# హుజూరాబాద్ వార్త

# గురుకులంలో మిగిలి ఉన్న సీట్ల కోసం దరఖాస్తు ఆహ్వానం..

## దేవంపల్లి గురుకుల ప్రిన్సిపాల్ జగన్నాథం

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మండలంలోని దేవంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఐదవ తరగతి నుండి 9వ తరగతి వరకు మిగిలి ఉన్న కాళీ సీట్ల కోసం దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జగన్నాథం బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జగన్నాథం మాట్లాడుతూ.. గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ, పరీక్షలు రాయని వారికి డ్రా పద్ధతిలో అవకాశం కల్పిస్తామని తెలిపారు. ప్రవేశ పరీక్ష రాసి ఇతర గురుకుల పాఠశాలలో అడ్మిషన్ పొందిన వారికి ఇందులో అవకాశం లేదన్నారు. మానకొండూర్,( దేవంపల్లి),జమ్మికుంట బాలురు), చింతకుంట హుజరాబాద్ చొప్పదండి( బాలికలు) నందు ఖాళీ సీట్ల కోసం ఈనెల 16 నుండి 19 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 21న కరీంనగర్ లోని ఎస్ సి డి డి కార్యాలయం, అంబేద్కర్ స్టడీ సర్కిల్ నందు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఆధార్ కార్డ్, కులం, ఆదాయం,నివాసం, ప్రవేశ పరీక్ష రాసి ఉంటే జిరాక్స్ జత పరచవలెనని ప్రిన్సిపాల్ తెలిపారు.


# పశు సంరక్షణకై గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల సౌకర్యార్థం పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు అందజేస్తున్నదని ఇట్టి అవకాశాన్ని రైతులు వినియోగించుకొని పశువులకు వ్యాధి నిరోధక టీకాలు



వేయించుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాకేష్ సూచించారు. బుధవారం రోజున జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని అప్పారావుపేట గ్రామంలో జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గేదెలు, ఆవులు, లేగ దూడలకు, ఎద్దులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ వ్యాధితో పశువులలో ఉత్పత్తిక శక్తి, పునరుత్పత్తిక శక్తి తగ్గి రైతులకు ఆర్థిక నష్టం కలుగుతుందని కావున పాడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని తెలియజేశారు. పశు వైద్య సిబ్బంది, రైతులు ఉన్నారు.



# సింగరేణిలో పూర్తి స్థాయిలో మెడికల్ బోర్డు ఎత్తివేసే కుట్ర

**-టిబిజికెఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి**

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణిలో పూర్తి స్థాయిలో మెడికల్ బోర్డు ఎత్తివేసే కుట్ర జరుగుతుందని టిబిజికెఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. గోదావరి ఖని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో కారుణ్య నియమకాలు ఎత్తి వేసే కుట్రలో భాగంగానే కార్పొరేట్ మెడికల్ బోర్డు నిర్వహించట్లేదా అని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ హయాంలో ప్రతిష్టాత్మకంగా కారుణ్య నియామకాలు అమలు చేసి, 19వేల మంది డిపెండెంట్‌లకు ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. ఆనాడు నారా చంద్రబాబు నాయుడుతో కలిసి డిపెండెంట్ ఉద్యోగాలు పోగొట్టిన ఎఐటియుసి, ఐఎన్‌టియుసి జాతీయ సంఘాలు మరోసారి కారుణ్య నియమకాలను పోగొట్టే కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. ఇంటర్వ్యూలు, మెడికల్ పూర్తయిన డిపెండెంట్‌లు 400 మందికి విటిసిలకు పంపడం లేదన్నారు. మెడికల్ అన్ ఫిట్ అయిన కొందరు కార్మికుల పిల్లలకు నేమ్ రిమూవల్ చేసినా కానీ ఇంటర్వ్యూలు



నిర్వహించడం లేదని తెలిపారు. తక్షణమే మెడికల్ బోర్డు నెల నెల నిర్వహించాలని, మెడికల్ అన్ ఫిట్ అయ్యి ఉద్యోగా కోసం వెయిట్ చేస్తున్న డిపెండెంట్‌లకు ఒకేసారి ఆఫీస్ ఆర్డర్లు ఇవ్వాలని, విజిలెన్స్ పేరుమీద ఆగిన డిపెండెంట్‌లకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మికులం దరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

# సింగరేణి యాజమాన్యం కార్మిక సమస్యలను పరిష్కరించాలి

**-ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:


సింగరేణి యాజమాన్యం ఓసిపి 1లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను, కార్మిక కాలనీల్లో కార్మిక కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 సైట్ ఆఫీస్‌లో బుధ వారం గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మి కుల కుటుంబాల సౌకర్యార్థం నిర్మించిన కమ్యూనిటీ హాల్ అద్దె నామమాత్రం ఫీజు పాత పద్ధతిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. గత 6 నెలల నుండి మరమ్మతులో ఉన్న ఆర్ఓ ప్లాంట్‌కు వెంటనే మరమ్మతు చేయాలని, అత్యధిక జనాభా దృష్ట్యా మరో ప్లాంటు నిర్మించాలని యాజమాన్యాన్ని కోరారు. ఓసిపి 1 గనిలో పలు సమస్యలు ఉన్న కార్మికులు ఇబ్బందులతో



ఉత్పత్తికి సహకరిస్తూ పనిచేస్తున్నప్పటికీ ఎన్నిసార్లు విన్నవించినా గనిలో సమస్యలపై యాజమాన్యం పట్టించుకోవడంపై తీవ్రంగా మండిపడ్డారు. వెంటననే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రభాకర్ రెడ్డి, కొండల్ రెడ్డి, సలీం, గంధం శ్రీనివాస్, రమేష్, చారి, రామచంద్రరావు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



కరీంనగర్‌లోని ఎల్ఎండి కాలనీలోని శ్రీ చైతన్య డిఫెన్స్ అకాడమీ ఆవరణలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాల స్థాయి ఎస్జీఎఫ్ అండర్ 19 ఖోఖో పోటీలు నిర్వహించగా సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సి ఈ సి ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ అనుష్క వాలీబాల్ లో ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని గేమ్స్ ఇంచార్జి సునీల్ తెలిపారు. విద్యార్థినినీ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీధర్ విద్యార్థిని అభినందిస్తూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని జాతీయస్థాయికి ఎదగాలని అభినందిస్తూ సన్మానిచారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మాధవిలత, దేవేందర్, ప్రభాకర్, విక్రమ్, అర్జున్,హరికృష్ణ, రాజశేఖర్, రాజేందర్, అర్జున్, నిర్మల వంశి, మమత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో బుధవారం భారత మాజీ రాష్ట్రపతి,భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా టిఆర్ఎస్ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు సంకేండ్ల లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితమంతా,శాస్త్రవేత్తగా, విద్యావేత్తగా సమాజ శ్రేయస్సు కోసం పాటుపడిన ఆదర్శప్రాయుడు,రాష్ట్రపతి పదవికి వన్నెతెచ్చిన మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో యాదవ్ సంఘం అధ్యక్షులు జె కే శేఖర్ యాదవ్,కురుమ సంఘం అధ్యక్షులు రాజన్నల ఎల్లయ్య, శేఖర్,మహేష్, నరేష్,రాయమల్లు, రాజిరెడ్డి,గుర్రం లక్ష్మీ నరసయ్య, రాము,అనిల్,తొగరి నరేష్,కల్లేపల్లి లింగయ్య,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉషన్నపల్లిలో మెడికవర్ ఉచిత వైద్య శిబిరం

కాల్వశ్రీరాంపూర్ - నప్రభాతవార్త:

కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం ఉషన్న పల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 150 మందికి ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లోకేష్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. అనంతరం డాక్టర్ లోకేష్ ప్రాణాంతక జ్వరాలపై అవగాహన కల్పించారు. రెండు మూడు రోజుల కంటే ఎక్కువగా ఉండే జ్వరాలను నిరక్ష్యం చేయవద్దని సూచించారు. వైరల్ ఫీవర్ల కారణంగా శరీరంలోని ఇతర అవయవాలు కూడా దెబ్బతింటున్నాయని తెలిపారు. జ్వరానికి సొంత వైద్యం చేయకుండా రక్త పరీక్షలు చేయించుకొని వైద్యుడితో చికిత్స పొందాలని వెల్లడించారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ... ఉషన్న పల్లి గ్రామ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో పండుగలు, సెలవులతో సంబంధం లేకుండా 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్ తదితులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

## ఈ నెల 19న సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఈ నెల 19న గోదావరిఖనిలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఆర్జీ 1 యాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొంది.కార్డియాలజీ, న్యూరాలజీ, యూరాలజీ, నెఫ్రాలజీ విభాగాలలో వైద్య పరీక్షలు జరుగుతాయని తెలిపింది. ఈ శిబిరంలో ఓమెగా ఆసుపత్రి వైద్యులు వైద్య సేవలు అందిస్తారని పేర్కొంది. ఆర్జీ 1 , 2, 3, ఎఎల్‌పి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, సిపిఆర్ఎంఎస్ఎన్ఇ అండ్ సిపిఆర్ఎంఎస్ఇ కార్డు హోల్డర్స్, వారి జీవిత భాగస్వామ్యులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించింది. సింగరేణి ఏరియా ఆసుపత్రిలో రిజిస్ట్రేషన్ ప్రారంభమయ్యిందని, నమోదు చేసుకున్న వారికే వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## జనగామలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పరిశీలన

గోదావరిఖని, ప్రభాతవార్త:



జనగామలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎల్ఎ బి.శ్రీరాములు బుధవారం భూమి పరిశీలన చేశారు. గ్రామంలోని 15 ఎకరాల భూమిని జిడికె కోల్‌మైన్ కోసం సింగరేణి సేకరించడంలో భాగంగా పబ్లికేషన్ ఆఫ్ నోటిఫికేషన్‌ను ప్రచూరించడం కోసం భూమి స్థితిని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పరిశీలన చేశారు. భూమిలో సాగు చేసుకుంటున్న రైతులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎల్ఎ యూనిట్ డిప్యూటీ తహశీల్దార్ సతీష్, రామగుండం డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మి, మండల సర్వేయర్ సురేష్ కృష్ణ, సింగరేణి ఆర్జీ 1 ఎస్ఓటూజిఎం చంద్రశేఖర్, జిడికె కోల్‌మైన్ పిఓ రమేష్, ఏరియా సర్వే ఆఫీసర్ లక్ష్మిరాజు, ఎస్టేట్స్ ఆఫీసర్ సాంబశివరావు తదితరులున్నారు.

## ఘనంగా డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జయంతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం 94వ జయంతి వేడుకలను ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో అడ్డగుంట్టపల్లిలోని శ్రీ రామ విద్యానికేతన్ హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు దాసరి స్వప్న మహేష్, కరస్పాండంట్ సూర్య దేవర వెంకటేశ్వర్ రావు జ్యోతిలు అడ్డగుంటపల్లి సెంటర్‌లోని అబ్దుల్ కలాం విగ్రహానికి, పాఠశాల ఆవరణలో కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో కలాం జీవిత చరిత్రపై, గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డేల గురించి వ్యాసరచన, జికె, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నజీముద్దీన్, మాజీ కార్పొరేటర్ మేకల సమ్మయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు యాకుబ్, ఆరిఫ్, సాగర్ తదితరులున్నారు.

# సైబర్ నేరాలు, విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

**జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**మల్యాల ప్రభాతవార్త** మల్యాల పోలీస్ స్టేషన్ ను బుధవారం జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు ,ఈ సందర్భంగా, స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసు డైరీలను, రిజిస్టర్ లను పరిశీలించి, రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని చెక్ చేసి పోలీస్ స్టేషన్లో సిబ్బంది యొక్క పనితీరును తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న పెండింగ్ కేసులు అన్ని పూర్తి పూర్తి చేయాలని సూచించారు. బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలని నిష్పక్షపాతంగా విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చూడాలి, అంతేకాకుండా సైబర్ నేరాల నివారణ, పోలీస్ విజువలింగ్, పై ప్రత్యేక దృష్టి సారి ౨ చాలన్నారు, గ్రామాలలో నేరాల నివారణతో పాటు,పాత నేరస్థుల పై నిఘా పెంచాలన్నారు,. ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ, వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై




వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్క రించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24/7 గస్తీ నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, మల్యాల సి.ఐ రవి, ఎస్.ఐ నరేష్ కుమార్ పాల్గొన్నారు

# చొప్పదండి వార్త

# 17 న నూక పల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

**మల్యాల , ప్రభాత వార్త**

మల్యాల మండలం నూక పల్లి గ్రామంలో ఈ నెల 17న మహమ్మద్ ఇబ్రహీం జ్ఞాపకార్థం జగిత్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కరీంనగర్ కంటి వైద్యులచే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించ నున్నట్లు నిర్వహకులు తెలిపారు, నూకపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం జరిగే ఈ శిబిరం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతుందనీ ,ఈ శిబిరంలో కంటి చూపు లోపాలు , ఇతర సమస్యలు ఉన్నవారికి పరీక్షలు నిర్వహించి అత్యవసరమైన ఆపరేషన్లను ఉచితంగా రేకుర్తి కంటి ఆసుపత్రిలో చేయబడుతుందని, శిబిరానికి వచ్చేవారు తమ ఆధార్, రేషన్ కార్డులను వెంట తీసుకురావాలని నిర్వాహకులు కోరారు,

# నేడు రెండు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మల్యాల, ప్రభాతవార్త**

మల్యాల మండలం తాటిపల్లిలోని 33/11 కె.వి విద్యుత్ ఉప కేంద్రంలో అదనంగా మంజూరైన 5 ఎం వి ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు పనులను నిర్వహిస్తున్నందున తాటిపల్లి, లంబాడి పల్లి గ్రామాలలో ఈనెల 16న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఆయా గ్రామాల వినియోగదారులు తోపాటు వ్యవసాయ బావుల రైతులు విద్యుత్ అంతరాయానికి సహకరించాలని మల్యాల విద్యుత్ సబ్ స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ దయానంద్ కోరారు

# పురపాలక సంఘంలో రంగోలి పోటీలు

**చొప్పదండి ప్రభాతవార్త,**



పట్టణంలోని పురపాలక సంఘంలో నిషా ముక్త్ భారత్ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు..నిషా ముక్త్ భారత్ కార్యక్రమం సందర్భంగా పట్టణంలోని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులతో రంగోలి కార్యక్రమాన్ని నిర్వహించారు రంగోలి కార్యక్రమంలో భాగంగా మహిళలు ధూమపానం మద్యపానం సేవించడం వలన కలిగే వ్యాధుల గూర్చి రంగోలి రూపంలో అవగాహనను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ధూమపానం ద్వారా ఊపిరితిత్తులు చెడిపోయి శ్వాస సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ గుండె పోటు వంటి ప్రమాదకరమైన జబ్బులు వస్తాయని అందుకోసమే వెంటనే అట్టి అలవాట్లు ఉన్నవారు వెంటనే మానుకొని ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని తెలియజేసారు. ఈకార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కీర్తన , మున్సిపల్ మేనేజర్ డి ప్రశాంత్ టిఎంసి అనిత , స్త్రీనిధి ఆర్.ఎం ఎస్.కె మదార్ , స్త్రీనిధి మేనేజర్ సాయి మెప్మా ఆర్పీలు ఓబి లు మెప్మా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# యూనివర్సిటీ మహిళా కళాశాలలో ఎంబీఏ ఎంసీఏకు స్పాట్అడ్మిషన్లు

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 15 ప్రభాతవార్త :**

తెలంగాణ ఐసెట్-2025 కన్వీనర్ విడుదల చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా 2025-26 విద్యాసంవత్సరానికి కాకతీయ విశ్వవిద్యాలయం, సుబేదారి, యూనివర్సిటీ కళాశాల (మహిళల)లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు కొన్ని సీట్లు ఉన్నాయని, ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో 17 అక్టోబర్, 2025 నుండి 21 అక్టోబర్, 2025 వరకు స్పాట్ అడ్మిషన్‌కోసం ఈ కళాశాలలో హాజరు కావచ్చునని, సీట్ల ఖాళీల వివరాలు కళాశాల నోటీసు బోర్డు, వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అడ్మిషన్లు టీజీఐసెట్- 2025 సమన్వయకర్త మార్గదర్శకాలకు అనుగుణంగా ఇవ్వబడతాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఎస్.ఎల్. సౌజన్య ఒక ప్రకటనలో తెలిపారు.

# 18న తలపెట్టిన బంద్‌ను విజయవంతం చేయాలి

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 15 ప్రభాతవార్త :**




బీసీ రిజర్వేషన్ల అమలుకోసం ఈ నెల 18న తలపెట్టిన బంద్‌ను విజయవంతం చేయాలని పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ పిలుపునిచ్చారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం కాకతీయ విశ్వవిద్యాలయం పూలే ప్రాంగణంలో పాస్ ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ ఈనెల 18న బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్రబంద్‌లో సబ్బండ వర్గాలు పార్టీలకతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని, అప్పుడే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగి వచ్చి రిజర్వేషన్ అమలుకు అడ్డంకులు సృష్టించరని విజ్ఞప్తి చేశారు. ఈ బంద్‌లో రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలు, కులసంఘాలు పాల్గొని ఐక్యత చాటినప్పుడే రిజర్వేషన్ వ్యతిరేకుల్లో వణుకు పుడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, పాస్ జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు బాబు యాదవ్, పాస్ నాయకులు బోళ్ల వీర ప్రతాప్, డాక్టర్ వంగల సుధాకర్, నీలం ప్రనూప్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 15 ప్రభాతవార్త :**

పూలే విదేశీ విద్యాజ్యోతి పథకంకింద ఉన్నత విద్యకోసం విదేశాలకి పంపే విద్యార్థుల సంఖ్యని ప్రతిసంవత్సరం 300నుండి 700కి పెంచిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి బిసి జాక్ రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు కృతజ్ఞతలు తెలియజేశారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో దారబోయిన సతీష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా విదేశాలకి పంపే బీసీవిద్యార్థుల సంఖ్యను వారికి ఇస్తున్న నగదు ప్రోత్సాహకాన్ని పెంచాలని చేసిన ఉద్యమ ఫలితంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, కానీ 56శాతం ఉన్న బీసీలకి 134కులాల నుండి లబ్దిదారుల సంఖ్యను కనీసం 1000 కైనా పెంచితే బాగుండదని అభిప్రాయపడినారు. బీసీ నాయకులు నేదునూరి రాజమోళి మాట్లాడుతూ ఈ పథకం క్రింద ఎంబీసీలను, సంచార జాతుల విద్యార్థులను అధికంగా రాజకీయ ప్రమేయం లేకుండా అర్హత ఆధారంగా ఎంపిక చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బీసీ ఎంబీసీల కార్పొరేషన్ మాదిరిగానే సంచార జాతుల కార్పొరేషన్ ని కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుట్టి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ అక్టోబర్ 18న జరిగే బంద్ ఫర్ జస్టిస్‌ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు సోమిడీ అంజన్‌రావు, డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్, తెలంగాణ కొమరయ్య, చాపర్తి కుమారస్వామి, చిన్నాల యశ్వంత్‌యాదవ్, డేనియల్, కేడల్ప్రసాద్, పాల రవి, ఐతం నగేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ నరేష్ రెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త,**



చొప్పదండి పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద బుధవారం సాయంత్రం ఎస్సై నరేష్ రెడ్డి వాహనాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించిన నిజ ధ్రువీకరణ పత్రాలను ఆయన పరిశీలించారు పెండింగ్ చాలాన్లను ఆన్లైన్లో చూసి చెల్లించాలని వాహన యజమానులకు సూచించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా ప్రభుత్వ రూపొందించిన రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని కోరారు ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని సూచించారు మద్యం తాగి వాహనాన్ని నడపవద్దని అన్నారు మద్యం సేవించి వాహనం నడపడం వల్ల పలుప్రమాదాలు చోటుచేసుకుని మృత్యువాత పడుతున్నారని అన్నారు వాహనాలకు నిజ ధ్రువీకరణ పత్రాలు లేనిది నడపరాదని సూచించారు

# ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన నంద కిషోర్

**గంగాధర,ప్రభాత వార్త :**



గంగాధర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి మంచికట్ల నందకిషోర్ ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బాబు శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర స్థాయి వాలిబాల్ టోర్నమెంట్ ఈనెల 16 నుండి 18 వరకు సంగారెడ్డి జిల్లా పటాన్చెరులో జరుగు తాయి. కొదురుపాక లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి 17 సంవత్సరాల లోపు బాలుర విభాగంలో నందకిషోర్ అత్యంత ప్రతిభ కనబరిచి బాలుర ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు ఎంపికైనాడు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి అనితకుమారి, ఎంపీడీవో రాము,ఎంఈఓ ఏనుగు ప్రభాకర్ రావు,ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

వేములవాడ వార్త

# రాజన్న ఆలయంలో రాతి కట్టడాలే నిర్మించాలి

**-చారిత్ర కట్టడాలకు నిలయం రాజన్న ఆలయం**

**-శైలజా రామయ్యకు.. వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ పట్టణ శాఖ**

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజన్న సన్నిధిలో జరుగుతున్న అభివృద్ధిలో భాగంగా ఇప్పుడు నిర్మించే నిర్మాణాలన్నీ రాతి కట్టడంలో మాత్రమే ఉండాలని, సిమెంటు కాంక్రీటు కట్టడాలు ఉంటే ఆలయ చరిత్రకు భంగం అలగడమే కాకుండా, సుదురా ప్రాంతాల నుండి వచ్చే భక్తుల మనోభావాలకు భంగం కలిగించిన వారు అవుతారని వేములవాడ టిఆర్ఎస్ పట్టణ శాఖ పేర్కొంది. ఇందులో భాగంగా బుధవారం ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజ రామయ్య గారికి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ యాదాద్రి పుణ్యక్షేత్రం తరహాలోనే రాజన్న క్షేత్రంలో కృష్ణ శిలాలు, నల్ల రాతి కట్టడాలు వాడాలని ఈ విధంగా కట్టడాలు నిర్మిస్తే వచ్చే భక్తులకు ఆలయంలో ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుందని, భక్తి భావం పెంపొందుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ శ్రీనివాస్ గారు మీడియాలో ఇటీవల మాట్లాడుతూ 60 నుంచి 70 పిల్లర్లు సిమెంటు, కాంక్రీట్‌తో కూడిన కట్టడాలు నిర్మిస్తామని అంటున్నారు... దీనివల్ల ఆలయ ప్రాసస్యం చరిత్ర దెబ్బ తినడమే కాకుండా భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వారవుతారని, ఆలయంలో మాత్రం రాతి కట్టడాలు నిర్మించాలని పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి చందు, జోగిని శంకర్, గోలి మహేష్ తదితరులు ఉన్నారు.

# దశాబ్ద కాల కళ నెరవేరిన వేళ

**-12 ఏళ్లుగా బస్సుకోసం ఎదురుచూపులు**

**-ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో అనంతపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం**

చందుర్తి అక్టోబర్ 15 ప్రభాతవార్త:



చందుర్తి మండలంలోని అనంతపల్లి గ్రామానికి గత 12 సంవత్సరాలుగా బస్సు సౌకర్యం లేక గ్రామస్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వేములవాడకు వెళ్ళాలంటే 3 కిలోమీటర్ల మేర మూడపల్లి గ్రామానికి కాలినడకన వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. గత ప్రభుత్వ పాలకులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. గత పది రోజుల క్రితం గ్రామానికి చెందిన పలువురు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఆర్టీసీ అధికారులతో మాట్లాడి తక్షణమే గ్రామానికి బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో బుధవారం రోజున బస్సు గ్రామానికి రావడం జరిగింది. తమ ఊరికి బస్సు రావడాన్ని గమనించిన గ్రామ మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ బస్సుకు స్వాగతం పలికారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, ఆర్టీసీ పీఆర్వో శ్రీనివాస్, పాక్స్ మాజీ వైస్ చైర్మన్ చింతపంటి రామస్వామి నాయకులు తోట్ల శ్రీనివాస్, బక్కశెట్టి రాజు, తొట్ల మల్లేశం, చిన్న వెంకటేశం, కనకరాజు, రాజయ్య, మహేష్, అనీల్ పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

చందుర్తి-ప్రభాతవార్త:



పాడి రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని, చందుర్తి మండల పశు వైద్యాధికారులు పేర్కొన్నారు. చందుర్తి మండల కేంద్రంలో బుధవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరం ను నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈనెల 15 నుంచి నవంబర్ 14 వరకు ప్రతి గ్రామంలో జాతీయ వ్యాధుల నివారణ కార్యక్రమం కింద పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రతి 6 నెలలకోసారి జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది మోనిక బాలకృష్ణ, అజయ్ పాడి రైతులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష ఎన్నిక

**- ఎఐసిసి అబ్సర్వర్ మన్నె శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవీకి ఎన్నిక పారదర్శకంగా ఉంటుందని ఎఐసిసి అబ్సర్వర్ మన్నె శ్రీనివాస్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేముల



వాడలోని మహాలింగేశ్వర గార్డెన్స్‌లో వేములవాడ నియోజక వర్గ, బ్లాక్ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశం బుధవారం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్ష ఎన్నికల అభిప్రాయ సేకరణ తీసుకున్న ఎఐసిసి అబ్సర్వర్ శ్రీనివాస్ వి మన్నె మాట్లాడారు. దేశంలోని కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం వస్తుందని, కార్యకర్తల అభిప్రాయం మేరకు జిల్లా అధ్యక్ష ఎన్నిక ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్తతో మాట్లాడి వారి నుంచి అభిప్రాయం స్వీకరించడం జరుగుతందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ద్వారానే సమన్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో విభేదాలకు తావు లేకుండా ప్రతి కార్యకర్త, నాయకుని అందరి సలహాలు, సూచనలు, అభిప్రాయాలు తీసుకొని అధ్యక్షున్ని ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. బ్లాక్ లెవల్ సమావేశాలు ఏర్పాటు చేసి అభిప్రాయం సేకరించడం జరుగుతుందని తెలిపారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

సిడిపిఓ సౌందర్య

ప్రభాతవార్తకొనరావుపేట:



పోషకాహారంతోనేగర్భిణులకు, బాలింతలకుసంపూర్ణఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సీడీపీవో సౌందర్య అన్నారు. మండలకేంద్రంలోని రైతు వేదికలో ఐసీడీఎఓస్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భవతులకు సామూహిక సీమంతాల కార్యక్రమం. ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన, మూడు సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలోమాట్లాడుతూ పోషకాహారం గురించి, పోషకాహారం తీసుకోవడం వల్ల గర్భవతులకు, బాలింతలకు పిల్లలకు కలిగే లాభాల గురించి వివరించారు. ముర్రుపాల ప్రాముఖ్యత, ఆరు నెలల పాటు తల్లిపాలు తర్వాత అందించేఅనుబంధ పోషకాహారం గురించి, అంగన్వాడీ లో ఇచ్చే పోషకాహారం. గురించి, గర్భిణులు, బాలింతలు ఏయే జాగ్రత్తలు తీసుకోవాలో వారికివివరించారు. గర్భిణులకు రక్తహీనత రాకుండా ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోవాలని పూర్తిగా వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్తహశీల్దార్వరలక్ష్మి, ఎంపీడీవో శంకర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడుమదన్ లాల్, హెల్త్ సూపర్వై.ర్లు మెర్సీ, సువర. అంగన్వాడీ సూపర్వైజర్లుగంగా లక్ష్మి, కనకమ్మ. డి హబ్ కోఆర్డినేటర్ రోజా దేవిక. ప్రాజెక్టు బ్లాక్‌కోఆర్డినేటర్ రాజ్ కుమార్, మండలంలోని అన్ని గ్రామాల అంగన్వాడీటీచర్లు, గర్భవతులు బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

చందుర్తి అక్టోబర్ 15 ప్రభాతవార్త:

చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్



చెక్కులను మండల కాంగ్రెస్ నాయకులు దూది శ్రీనివాసరెడ్డి బుధవారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన తాటికొండ ఉమా కు రూ. 39,500, మల్యాల రాజేశం కు రూ. 20వేల చెక్కులను పంపిణీ చేశారు. ఈ నిధులు మంజూరు చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాయకులు ధర్మపురి శ్రీనివాస్, ఇందూరు మధు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

గార్ల, అక్టోబర్15, ప్రభాతవార్త:

భారతరత్న డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బుధవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలాం భారతదేశ అంతరిక్ష పరిశోధనా సంస్థలో, రక్షణ రంగ పరిశోధన సంస్థలో అనేక పదవులును అదిరోహించారన్నారు. ప్రభుత్వం కలాంకు పద్మ విభూషణ్, పద్మభూషణ్, భారతరత్న బిరుదులతో సత్కరించారన్నారు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు నాగూర్, చార్లీ, పున్నమి చందర్, రాజేష్, సుందరయ్య, వీరన్న, స్వరూపరాణి, అనూష, లావణ్య, అద్యాపకేతర సిబ్బంది పద్మ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సేవలు అభినందనీయం

**-అంగన్‌వాడీ సెంటర్ల కొత్త భవనాలకై కృషి**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు అందిస్తున్న సేవలు అభినందనీయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసంలో పెద్దపల్లి నియోజకవర్గంలోని 305 అంగన్‌వాడీ సెంటర్లకు సంబంధించి టీచర్లకు, ఆయాలకు కొత్తగా డ్రెస్ కోడ్ రెండు జతల వస్త్రాలను బుధవారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చాలా గ్రామాల్లో అంగన్‌వాడీ భవనాల సమస్యలు ఉన్నాయని తెలిపారు. సెంటర్లలో పిల్లలకు టీచర్లు, ఆయాలు అందిస్తున్న సేవల కొనియాడారు. ప్రతి గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ సెంటర్లకు ఒకే మాడల్ లో కొత్త భవనాలను నిర్మించాలని



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్టు ఎమ్మెల్యే విజయ రమణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిడిపిఓ, పాల్గొన్నారు.

## రోడ్లపై ధాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు రైతులు సహకరించాలి

### ఎస్సై దీకొండ రమేష్

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని రైతులు రోడ్లపై వరి ధాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోత్కపల్లి ఎస్సై దికొండ రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టుకోవడం వలన రాత్రి సమయాల్లో వాహనదారులు వాటిని గ్రహించలేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రైతులెవరు రోడ్డుపై వరి ధాన్యాన్ని ఆరబోసి ప్రమాదాలకు కారణం కావద్దని తెలిపినారు ఎవరైనా రోడ్డుపై ధాన్యం ఆరబోసిన కారణంగా ప్రమాదాలు జరిగితే అట్టి ధాన్యము రాశి యజమానిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై రమేష్ పేర్కొన్నారు ప్రజల సౌకర్యార్థం కోసం ప్రయాణికుల రాకపోకల కోసం ప్రభుత్వాలు వేసిన రోడ్లపై ధాన్యం ఆరబోసి ఇబ్బంది చేయడం తగదని రైతులు ఇతర ప్రాంతాల్లో ధాన్యం ఆరబోసుకొని సహకరించాలని ప్రమాదాలు జరగకుండా బాధ్యతయుతంగా నడవాలని అన్నారు రైతుల ముఖ్యంగా డబల్ రోడ్లపై ఒకవైపు ధాన్యం ఆరబెట్టుట కోసం పోస్తున్నారని దానితో ప్రమాదాలు జరిగి కేసుల పాలు కావడం జరుగుతుందని ప్రభుత్వ యంత్రాంగం పోలీస్ ఉన్నతాధికారులు సైతం వీటిపై ప్రత్యేక దృష్టి సారించారని రైతులు అవగాహన పెంచుకొని ధాన్యం రోడ్లపై ఆరబెట్ట రాదని ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు.

## కబడ్డీ లో రాష్ట్ర స్థాయికి కనగర్తి విద్యార్థి

**-అభినందించిన. ఎస్జిఎఫ్ సెక్రటరీ లక్ష్మణ్, ఎంఈఓ రమేష్**

ఓదెల, ప్రభాతవార్త:



ఎస్ జిఎఫ్ 2025-26లో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సెలక్షన్స్ కం టోర్నీలో పెద్దపల్లి యు14 బాయ్స్ కబడ్డీ జట్టు విజేతగా నిలిచింది ఐతే ఈ టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రతిభ చూపిన 15 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ కు ఉమ్మడి కరీంనగర్ ను రెప్రజెంట్ చేయగా ఈ జట్టులో ఓదెల మండలం దాసరిపద్మా హన్మయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కనగర్తికి చెందిన విద్యార్థి ముద్దమల్ల అజయ్ కు స్థానం లభించినట్లు తెలిపి అజయ్ ని జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ కనుకుంట్ల లక్ష్ మణ్ అభినందించారు వివిధ క్రీడల్లో రాష్ట్ర స్థాయి కి క్రీడాకారులను సంసిద్ధులను చేస్తున్న ఫిజికల్ డైరెక్టర్ శ్రీ విష్ణుకు, అజయ్ కు శుభాకాంక్షలు తెలిపి వారిని అభినందించిన ఎంఈఓ వై రమేష్ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి లో పథకాలు సాధించే విధంగా శిక్షణ ఇస్తున్న ఫిజికల్ డైరెక్టర్ శ్రీ విష్ణు ను అభినందిస్తూ గత సంవత్సరం తన సర్వీసును గుర్తించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకి ఎంపిక చేసినట్లు తెలుపుతూ ఈ సంవత్సరం కూడా మండలానికి , జిల్లా కు రాష్ట్ర స్థాయి లో గుర్తింపు తెస్తునందుకు హర్షం వ్యక్తం చేశారు.

## గాయత్రిలో ఘనంగా అంబిషన్ డే వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:




డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని అంబిషన్ డే వేడుకలను పెద్దపల్లి అమర్‌నగర్‌లోని గాయత్రి విద్యానికేతన్ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు సుమారు 150 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం సేవలను కొనియాడారు వారు మన దేశ రక్షణ వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారని, మన దేశం సాంకేతికంగా స్వతహాగా ఎదిగేటట్టుగా కూడా ఎన్నో గణనీయమైన మార్పులు చేపట్టారన్నారు. కరస్పాండెంట్ రజని మాట్లాడుతూ అబ్దుల్ కలాం జీవితాన్ని మనం ఆదర్శంగా తీసుకొని ఆకాశమే హద్దుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కృష్ణవేణిలో విజ్ఞాన మేళా

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖనిలోని కృష్ణవేణి హైస్కూల్‌లో ఎస్ఎల్‌సి ప్రోగ్రాంలో భాగంగా విజ్ఞాన మేళా బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డైరెక్టర్ మంజూల శ్రీనివాస్ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వైజ్ఞానిక భాషతోపాటు తెలుగు, హిందీ భాషలలో, ఉపన్యాసం ఇచ్చారు. కృష్ణవేణి పాఠశాల అకాడమిక్ ప్రిన్సిపల్ ఎం.రామకృష్ణ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులలో విద్యతోపాటు విద్యార్థులలో ఉన్ని వైజ్ఞానిక సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.సత్యనారాయణ, ఎన్.రాజురెడ్డి, సిహెచ్.శైలజ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# మంథని వార్త

## శాత్రాజుపల్లిలో సబ్ స్టేషన్ నిర్మాణం కోసం స్థల పరిశీలన

ముత్తారం, ప్రభాతవార్త:



రూ.3.30కోట్లతో నిర్మించనున్న సబ్ స్టేషన్ కోసం ముత్తారం మండలం పారుపల్లి పంచాయతీ పరిధి శాత్రాజుపల్లి గ్రామంలో ట్రాన్స్‌కో అధికారులు, మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు బుధవారం స్థల పరిశీలన చేపట్టారు. మండలంలోని పారుపల్లి, ఓడేడు, శాత్రాజుపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకూడదనే ఉద్దేశంతో సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని మంత్రి శ్రీదర్‌బాబు దృష్టికి మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు తీసుకెళ్లారు. దీంతో స్పందించిన మంత్రి శ్రీధర్‌బాబు సబ్ స్టేషన్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారు. దీంతో స్థల పరిశీలన చేపట్టారు. సబ్ స్టేషన్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిన మంత్రికి ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

## మంథనిలో కలాం జయంతి వేడుకలు

మంథని ప్రభాతవార్త:



మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలు టిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంథని మాజీ ఏమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు బుధవారం మంథనిలో మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమం బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మాజీ రాష్ట్రపతి భారత రత్న డాక్టర్ అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ వచ్చే జయంతి వరకు అబ్దుల్ కలాం విగ్రహన్ని మంథని లో ఏర్పాటు చేస్తానని తెలపటంతో పార్టీ నాయకులు సంతోషం వ్యకం చేశారు. ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఏగోలపు శంకర్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కనవేని శ్రీనివాస్, జంజర్ల శేఖర్. మాజీ ఎంపీటీసీ. వేల్పుల గట్టయ్య. మంతెన లక్ష్మిణ్, పుప్పాల తిరుపతి, ఆకుల రాజబాబు, బాబా. జంజర్ల మురళి మోహన్, ఇర్ఫన్. అసిఫ్ ఖాన్, మబ్బు నాగరాజు, బోనాల నరేందర్, దాసరి దర్మేందర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్15, ప్రభాతవార్త:

నేటి యువత మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని నేతాజీ సేవాసమితి వ్యవస్థాపకులు డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. బుధవారం స్వాతంత్ర్య సమరయోధురాలు దుర్గాబాబి 26వ వర్ధంతి, భారత రత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా స్థానిక గాదె రుక్మారెడ్డి హైస్కూల్లో వారి చిత్రపటాలకు నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దుర్గాబాబి హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్ సభ్యురాలిగా దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఏనలేని కృషిచేశారని కొనియాడారు.

# నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వరి పంట కొనుగోలు చేయాలి

## అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025లో నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను తూచా తప్పకుండా పాటిస్తూ మద్దతు ధర పై వరి పంట కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చివరి గింజ వరకు నాణ్యమైన వడ్లను మద్దతు ధరపై కొనుగోలు చేసి 48 నుంచి 72 గంటల్లో చెల్లింపులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, కొనుగోలు కేంద్రాలపై వచ్చే వ్యతిరేక వార్తలను ఎప్పటికప్పుడు పరిశీలించి,



లోపాలు ఏవైనా ఉంటే సవరించుకొని సమాధానం అందజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీధర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, డీఎం మార్కెటింగ్ శ్రీకాంత్ , జిల్లా సహకార అధికారి శ్రీమాల, అగ్రికల్చర్ ఏ.ఓ.లు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ స్థాయి పోషణ మాసం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం గ్రామంలో బుధవారం రోజున అంగన్వాడి నూతన భవనానికి భూమి పూజతో పాటుగా జిల్లాలో ప్రాజెక్ట్ స్థాయి పోషణ మాసం కార్యక్రమం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతలు, పిల్లలు ఆరోగ్యంగా ఉండడానికి ప్రతిరోజు ఆహారంలో కూరగాయలు,ఆకుకూరలు, సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలని,తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకుంటూ పరిశుభ్రత పాటించాలని గ్రామ ప్రజలకు గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు అవగాహన కల్పించారు అనంతరం జగిత్యాల జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి డా.నరేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలలో నెల రోజుల పాటు పోషణ మాసం కార్యక్రమం ప్రతి అంగన్వాడి సెంటర్‌లో నిర్వహించడం జరుగుతుంది అని, పతిరోజు తీసుకునే ఆహారంలో ఉప్పు నూనె చక్కెర తక్కువగా తీసుకోవాలి అని దీని ద్వారా మనం ఆరోగ్యకరంగా ఉంటామని తల్లులకు గ్రామప్రజలకు అవగాహన కల్పించారు 6నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి వరనందన్, మండల మండల పరిషత్ అధికారి రమాదేవి,జగిత్యాల జిల్లా శిశుసంక్షేమ శాఖ అధికారి డా.నరేష్,జగిత్యాల ప్రాజెక్ట్ సిడిపిఒ మమత,మండల ఏం.పి.ఓ రవిబాబు,మండల విద్యాశాఖ అధికారి గంగాధర్, ఎ.పి.యం రాజయ్య,అసిస్టెంట్ ఇంజనీర్ రాజమల్లయ్య,జిల్లా వెటర్నరీ ఆఫీసర్ ప్రకాష్,హెడ్ మాస్టర్ లు మహిపాల్,శ్రీలత,సూపర్వైజర్ లు రాజశ్రీ, లావణ్య,కవిత పద్మావతి షైనీ,నిర్మల,భాగ్యలక్ష్మి కృ, రాధ,సువర్ణ, శ్రీలక్ష్మి కృ,స్వరూపరాణి,పోషణ అభియాన్ కోర్డినేటర్ లక్ష్మణ్,ఐ.కె.పి రిసోర్స్ పర్సన్ లు పావని,విజయ,ఎ.ఎన్.ఎం. జ్యోతి ,ఎం .ఎల్ .హెచ్.పి నవ్య ,అంగన్వాడి టీచర్ లు,ఆయాలు ఆశలు,గర్భిణీలు బాలింతలు తల్లులు, పిల్లలు,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# డ్రైనేజ్ కాలువ పనులు చేపట్టక అనారోగ్యం పాలతున్న ఒకటో వార్డు ప్రధాన కూడలి ప్రజలు

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా అధికారులతో మొరపెట్టుకున్న మాగోడు పట్టించుకోరా సారు ఒకటో వార్డు ప్రధాన కూడలి వద్ద మోరి కాలువ కొంచెం వాన కొడితే చాలు రోడ్డుమీద మోరి నీళ్లు నిలిచి పోతాయి. నెలకొద్దీ మీరు నిలిచే ఉండిపోతాయి వాసనతో కూడిన చెత్తాచెదారం నిలిచిపోతుంటుంది పెద్ద సమస్యగా మారింది పదో వార్డు మొదలుకొని 11వ వార్డు నుండి పూర్తి ఇండ్లల్లో వాడిన నీళ్లు వస్తుంటాయి.నీరు తాకిడి తట్టుకోలేక కొంచెం కొంచెంగా మోరి చెడిపోయింది. మాయందు దయ తలచి మోడీ కాల్వ నిర్మించాలని కోరుకుంటున్నాను ప్రజలు.

# నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ అరవింద్ నగర్ లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల పురాణిపేట లో 13.50 లక్షలతో నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ ను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గురువారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డిఈఓ. రాము,జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్,మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్ ధనుంజయ్,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ రావు అమర్నాథ్ రెడ్డి ,శేఖర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వీరబత్తిని శ్రీనివాస్,మాజీ కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్ ప్రిన్సిపాల్ తిరుపతి,బాలే శంకర్,మాజీ కౌన్సిలర్ లు, నాయకులు,యూత్ నాయకులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయించాలి

## -ఏఎంసి చైర్మన్ బుర్ర రాములు గౌడ్

ప్రభాతవార్త, పెగడపల్లి:



పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలని ఏం సి చైర్మన్ రాములు గౌడ్ రైతులకు సూచించారు. పెగడపల్లి మండల కేంద్రంలో పశు వైద్యాధికారి హేమలత తో కలిసి పశువులకు గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ నేటి నుండి నవంబర్ 14 వరకు అన్ని గ్రామాలలో పశువులకు గాలికుంటు వ్యాధులు రాకుండా పశు వైద్యాధికారి సిబ్బందితో కలిసి టీకాలు వేస్తారని అన్నారు ఇట్టి అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ మతీన్, ఓఎస్ వినీత్,గోపాలమిత్రలు జానిపాషా, శంకరయ్య, తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చాట్ల విజయభాస్కర్ చాట్ల ప్రశాంత్ ఐలేని వంశీధర్ రావు, మల్యాల ఎల్లయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత భవనాల ఏర్పాటు ఎప్పుడు

మహబూబాబాద్ టౌన్,అక్టోబర్15,ప్రభాతవార్త:

తెలంగాణ వ్యాప్తంగా రెసిడెన్షియల్ పాఠశాలకు శాశ్వత భవనాలు లేవని వెంటనే భవనాలు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు బలాష్ట్రి రమేష్ కోరారు. బుధవారం గణపురం బిక్షపతి అధ్యక్షతన రామోస్ ఉర్దూ పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలలో శాశ్వత ఉపాధ్యాయులు లేక అక్కడ కాంట్రాక్ట్, గెస్ట్ టీచర్‌లతో బోధన జరుగుతుందని ఇది సరైన విధానం కాదన్నారు.

# ధర్మపురి వార్త

# బిసి బందును విజయవంతం చెయ్యాలి

## -బిసి కుల సంఘాలు,ఐక్యవేదిక నాయకులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



బీసీల 42 శాతం రిజర్వేషన్ల సాధన కొరకు ఈనెల 18వ తేదీన రాష్ట్ర వ్యాప్త బందును విజయవంతం చేయాలని గొల్లపల్లి మండలం లోని బిసి కుల సంఘాల,ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. రాష్ట్ర బీసీ జేఏసీ నాయకులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు ఈనెల 18వ తేదీన రాష్ట్రవ్యాప్త బందుకు మద్దతుగా మండలంలోని బీసీ కుల సంఘాల అధ్యక్షులు, వివిధ పార్టీల బీసీ నాయకులు మండల కేంద్రంలోని వైశ్య భవనంలో బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ బీసీ జనాభాకు అనుగుణంగా 42 శాతం రిజర్వేషన్లను సాధించుకునేందుకు మండలంలోని అన్ని కుల సంఘాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ నాయకులు బందులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని బీసీ కుల సంఘాల ప్రతినిధులు వివిధ పార్టీల బీసీ నాయకులు పాల్గొన్నారు.

# బంద్‌ను జయప్రదం చేయాలి

## బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పోలోజు శ్రీనివాస్

వెల్గటూర్, ఎండపల్లి, ప్రభాత వార్త:



ఈనెల 18న బీసీ సంఘాల ఐక్య కార్యచరణ సమితి చైర్మన్ ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఎండపల్లి మండల శాఖ అధ్యక్షుడు పోలోజు శ్రీనివాస్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం జీరో జారీ చేస్తే, సదరు జీవ పై హైకోర్టు స్టే విధించడం అత్యంత బాధాకరమని, రాష్ట్ర ఎన్నికల్లో హైకోర్టు జోక్యం చేసుకోవడం సరికాదని వ్యాఖ్యానించారు. హైకోర్టు స్టే విధించినందుకు నిరసనగా చేపడుతున్న బంద్ కు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంపూర్ణంగా మద్దతు తెలిపాలని, బీసీ కుల సంఘాల నాయకులంతా బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి మున్సిపల్ కార్యాలయాన్ని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి కమిషనర్ శ్రీనివాసులు అడిగి తెలుసుకున్నారు. అలాగే పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.

# నేరాల నియంత్రణకు సమన్వయంతో, ప్రణాళికబద్ధంగా చర్యలు చేపట్టాలి





**-రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్**

**-సెప్టెంబర్ నెల నేర సమీక్ష సమావేశం**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**

నేరాల నియంత్రణకు సమన్వయంతో, ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ సూచించారు. రామగుండం కమిషనరేట్‌లో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీసు అధికారులతో సిపి అంబర్ కిషోర్ సెప్టెంబర్ నెల నేర సమీక్ష బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్లవారిగా పెండిరగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి, ప్రస్తుత కేసుల స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు. కమిషనరేట్‌లో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, సైబర్ క్రైమ్స్, సూసైడ్, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతోపాటు, గతంలో జరిగిన తప్పిదాలు, భవిష్యత్తులో కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని అంశాలపై సిపి సమీక్ష నిర్వహించారు. నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సిపి చర్చించారు. ఇన్వెస్టిగేషన్‌లో క్వాలిటీ పెంచాలని, కేసుల పరిష్కార శాతం పెంచాలని, పాత, దీర్ఘకాలికంగా పెండిరగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పోలీస్ శాఖ, రామగుండం పోలీస్ కమీషనరేట్ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని, శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ అధికారుల పని తీరుపైనే రామగుండం పోలీస్ కమిషనరేట్ కీర్తి ప్రతిష్టలు ఆధారపడి ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో డిసిపిలు ఎ.భాస్కర్, కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్, ఎసిపిలు ఎం.రమేష్, ఆర్.ప్రకాష్, జి.కృష్ణ, రవికుమార్, ఎసిపి శ్రీనివాస్, రంగారెడ్డి, నాగేంద్రగౌడ్, ప్రతాప్, ఎట శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలు తదితరులున్నారు.

# నాడు తల్లి మరణం.... నేడు తండ్రి మరణం

**-అనాధగా మారిన దీకొండ సాద్విన్**

**-ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు**

**చొప్పదండి ప్రభాతవార్త:**



గత మూడు సంవత్సరాల కిందట తల్లి మరణం... మూడు రోజుల కిందట తండ్రి మరణంతో ఓ చిన్న బాలుడు అనాధగా మారిన వైనం ఇది నా అనేవాళ్లు ఎవరూ లేక దిక్కుతోచని దీనస్థితిలో ఆపనాస్తం కోసం ఎదురు చూస్తున్నాడు వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని రాగంపేట గ్రామానికి చెందిన దీకొండ అశోక్ సుజాత దంపతులకు దీకొండ సాద్విన్ కుమారుడు జన్మించాడు గత మూడు సంవత్సరాల కిందట తల్లి సుజాత ఊపిరితిత్తుల వ్యాధితో మృతి చెందారు ఈ నేపథ్యంలో తండ్రి దీకొండ అశోక్ ఉన్నదాంట్లో కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు ఈ అబ్బాయి రాగంపేటలోని ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు ఇది ఇలా ఉండగా గత ఆదివారం రోజున సాద్విన్ తండ్రి అశోక్‌కు గుండెపోటు రావడంతో మృత్యువాత చెందారు దీంతో సాధువులు చేరదీసే వారు కరువయ్యారు సాద్విన్ తాత గత ఐదు సంవత్సరాల కిందట మృతి చెందగా నానమ్మ సంవత్సరం కిందట మూత్రపిండాల వ్యాధితో చనిపోయారు దీంతో దీంతో తండ్రి కూడా మరణించడంతో ఆ ఐదో తరగతి చదువుతున్న బాలుడు దిక్కు తోచని స్థితిలో ఉన్నాడు నిరుపేద కుటుంబానికి చెందిన ఆయనను చేరదీసేవారు కరువైనారు ప్రభుత్వం గాని స్వచ్ఛంద సంఘాలు గాని చేరదీయాలని గ్రామానికి చెందిన పలువురు కోరుతున్నారు.

# ప్రతి ఒక్కరూ సిపిఆర్‌పై అవగాహన ఉండాలి

**-గోల్డెన్ సెకండ్లు వృథా చెయ్యద్దు -కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**





గుండెపోటు సమయంలో అవలంబించవలసిన సిపిఆర్ (కార్డియో పల్మనరీ రెసిసికేషన్) పద్ధతిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఈనెల 13 నుండి 17 వరకు సిపిఆర్ అవగాహన వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సిబ్బందికి సిపిఆర్‌పై శిక్షణ నిర్వహిస్తున్నారు. బుధవారం ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ గుండెపోటు సంభవించిన సమయంలో మొదటి కొన్ని గోల్డెన్ సెకండ్లు వృథా చేయొద్దన్నారు. ఈ సమయంలో సిపిఆర్ చేసినట్లయితే ప్రాణాన్ని రక్షించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ మధ్యకాలంలో వయసుతో నిమిత్తం లేకుండా గుండెపోటు సంభవిస్తుందని, అందువల్ల ప్రతి ఇంట్లోనూ కుటుంబ సభ్యులకు కూడా సిపిఆర్‌పై అవగాహన ఎంతో అవసరమని అన్నారు. ప్రతి వ్యక్తికి సరైన పద్ధతిలో సిపిఆర్ విధానం తెలియాలని అన్నారు. ఈ సందర్భంగా సిపిఆర్ సమయంలో చేయవలసిన, చేయకూడని పనులను గురించి వైద్యులు డెమో ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల అడిషనల్ డీఎంఈ తక్యుద్దీన్ ఖాన్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంవో నవీన, ప్రోగ్రామ్ ఆఫీసర్ సనా, డాక్టర్ నరేష్ పాల్గొన్నారు.

# రామగుండంలో కలెక్టర్ విస్తృత పర్యటన

**-అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



రామగుండం నగరంలో యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, నగర ఇన్‌ఛార్జి కమిషనర్ జే.అరుణశ్రీ బుధవారం విస్తృతంగా పర్యటించారు. గోదావరిఖనిలోని సమ్మక్క సారలమ్మ జాతర గద్దెల వద్ద అభివృద్ధి పనులను పరిశీలించారు. గోదావరి నది ఒడ్డున ఉన్న స్మశాన వాటిక నిర్మాణ పనులు పర్యవేక్షించారు. రామగుండం మసీదు టర్నింగ్ వద్ద, రామగుండం జడ్పిహెచ్ఎస్, రైల్వే స్టేషన్ ఎదురుగా జరుగుతున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులనువారు పరిశీలించారు.

# ఎల్ఈడి స్క్రీన్‌ల ద్వారా రాజన్న దర్శనం

**- ఏకాంత సేవల్లో గోత్ర నామాలపై పూజలు**

**- ఆలయ అభివృద్ధిపై సమీక్ష సమావేశంలో శైలజ రామయ్యర్**

**వేములవాడ, ప్రభాతవార్త:**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి నేపథ్యంలో భక్తులకు ఆలయం ముందు భాగంలోని రావి చెట్టు కింద ఎల్ఈడి తెర ద్వారా స్వామివారి దర్శన భాగ్యం కల్పిస్తామని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ తెలిపారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ అభివృద్ధి పనులతోపాటు ఈ నెల 19, 20న శృంగేరి పీఠాధిపతి శ్రీ విధిశేఖర భారతి స్వామి వేములవాడ పర్యటన నేపథ్యంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ వివిధ శాఖల అధికారులతో ఆలయ గెస్ట్‌హౌస్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి రథంతో ఇప్పటికే మూడు రాష్ట్రాల్లో భక్తులకు దర్శన భాగ్యం కల్పించి, స్వామివారి ఆశీర్వాదం అందించారని, అలాగే ఆలయ ఆవరణలో రథాన్ని నిలిపి స్వామివారి దర్శన భాగ్యం, ఆశీస్సులు అందిస్తామన్నారు. ఆలయ అభివృద్ధిపై ప్రతి శుక్రవారం అధికారులతో జూమ్ మీటింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు విప్ తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి ఏ ఒక్కరి ఎజెండా కాదని, సిఎం రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా మంత్రులతోపాటు భక్తుల సలహాలు, సూచనలు, ఆలోచనకు అనుగుణంగా అభివృద్ధి పనులు కొనసాగుతాయన్నారు. వేములవాడ రాజన్న స్వామి ఆలయ అభివృద్ధి విస్తరణలో భాగంగా భక్తుల దర్శనాలు, కోడె మొక్కులు, ఇతర పూజలు కల్పించే విషయమై చర్చించినట్లు తెలిపారు. మరో రెండు వారాల్లో కల్యాణ కట్ట, ఇతర కట్టడాలు కూల్చివేతలు పూర్తవుతాయని, ఒక వైపు కూల్చివేతలు, మరోవైపు మహా మండపం నిర్మాణం పూర్తి కావాల్సి ఉందన్నారు. ఆలయంలో స్వామివారి ఏకాంత సేవల్లో మొక్కుబడి కోసం టికెట్లు తీసుకున్న భక్తుల గోత్ర నామాలు చదివి పూజలు చేస్తారన్నారు. ఎల్ఈడి స్క్రీన్‌లపై స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకోవచ్చన్నారు. బీమేశ్వరాలయంలో సైతం అర్జిత సేవలు భక్తులకు అందుబాటులో ఉంటాయని తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో విటిఎడిఎ వైస్ చైర్మన్, జిల్లా కలెక్టర్ హరిత, ఎస్పీ మహేష్ బిగితే, ఆలయ ఈవో రమాదేవి, ఆర్డీఓ రాధాబాయి తదితరులున్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ అర్బన్ హౌసింగ్ కాలని డబల్ బెడ్ రూం,ఇందిరమ్మ ఇండ్ల కాలని నూకపల్లి లో అభివృద్ధి పనులను మున్సిపల్ అధికారులు,జగిత్యాల పట్టణ నాయకులతో కలిసి పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అర్బన్ హౌసింగ్ కాలనీ శివారు లో జగిత్యాల డంపింగ్ యార్డు ను పరిశీలించి,డంపింగ్ యార్డు వద్ద నిర్మించే ప్రహరీ నిర్మాణం పనులు పరిశీలించి,డంపింగ్ యార్డు వద్ద అకాల వర్షాలు,వరద ప్రభావ ప్రాంతాలలో కల్వర్టు, పైప్ లైన్ ల ఏర్పాటు ప్రదేశాలను పరిశీలించి,డంపింగ్ యార్డు కు ప్రభుత్వం కేటాయించిన 12 ఎకరాల స్థలానికి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు లేకుండా హద్దుల వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచనలు చేశారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో నాయకులు అడువల లక్ష్మణ్ ,కమిషనర్ స్పందన డి ఈ లు మిలింద్, ఆనంద్, ఏ ఈ అనిల్, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి,శ్రీకాంత్,నాయకులు ఖలీల్,రాజు,స్వామి, విజయ,మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.